జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 12 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 96 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: ద్వాదశి - 19:39:23 వరకు నక్షత్రంఅశ్వని - 06:29:34 వరకు, భరణి - 28:06:28 వరకు కరణంకౌలవ - 09:13:30 వరకు, తైతిల - 19:39:23 వరకు పక్షంకృష్ణ యోగంఅతిగణ్డ - 21:25:41 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కవిత టీఆర్ఎస్ పార్టీకి చిక్కులు

### పార్టీ గుర్తింపుపై ఈసీకి అభ్యంతరాలు

న్యూఢిల్లీ,జూన్11(ప్రజాజ్యోతి): ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' టీఆర్ఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా

మిగతా1 2లో..

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): తెలంగాణ ఇంటర్ బోర్డు.. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలపై విద్యార్థులకు కీలక అప్‌డేట్ ఇచ్చింది. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంటర్ మొదటి, రెండో సంవత్సర అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసింది. జనరల్, ఒకేషనల్ కోర్సుల విద్యార్థుల మార్కుల మెమోలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పేర్కొంది. విద్యార్థులు తమ ఫలితాలను బోర్డు

మిగతా 2లో..

### మరోసారి భీకర దాడులు

# తప్పవు

### మరోమారు ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు

- హర్మూజ్ జలసంధి మూసివేత
- రణరంగంగా మారిన పశ్చిమాసియా
- ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు
- అమెరికా దాడులకు ఇరాన్ ప్రతీకారం
- ఇరాన్ 12 బాలిస్టిక్ మిస్సైళ్ల ప్రయోగం



వాషింగ్టన్, జూన్11(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఈరోజు రాత్రి ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేస్తాం' అని తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. ట్రంప్ ప్రకటన పశ్చిమాసియా దేశాలలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. కేవలం సైనిక చర్యలకే పరిమితం కాకుండా, ఇరాన్‌కు అత్యంత కీలకమైన చమురు, సహజవాయు మౌలిక వసతులపై కూడా నియంత్రణ సాధించే దిశగా అడుగులు వేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌కు ప్రధాన చమురు ఎగుమతి కేంద్రంగా ఉన్న ఖర్గ్ ద్వీపం సహా పలు చమురు మౌలిక వసతులను నియంత్రణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. గతంలో వెనెజువెలాపై

మిగతా 2లో..

## దాడులు వద్దు, సాకులు చెప్పొద్దు

- శాంతి కోసం చర్చలు జరపాలి
- పశ్చిమాసియాపై ఐరాస చీఫ్ ఆందోళన
- దౌత్యపరంగా పరిష్కరించుకోవాలని పిలుపు

న్యూఢిల్లీ,జూన్11(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడంపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి కోసం దౌత్య మార్గాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై అమెరికా దాడులు జరపడం, కువైట్,

మిగతా 2లో..




# దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

- విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధ్యం
- వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం
- సామాజిక వెనకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది
- తెలంగాణ అభివృద్ధి నమూనాపై ప్రత్యేకంగా ప్రస్తావన
- నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం రేవంత్ ప్రసంగం
- తెలంగాణకు ఐఐఎం అసవరాన్ని గుర్తించాలని వినతి
- ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

న్యూఢిల్లీ,జూన్11(ప్రజాజ్యోతి): దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మిగతా 12లో..



ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం తర్వాత పీఎం, సీఎం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ప్రధానితో చర్చించారు. పెండింగ్‌లోని అంశాలను ఆమోదించాలని ప్రధానిని కోరారు. మెట్రో ఫేజ్-2 విస్తరణకు అనుమతి ఇవ్వాలని కోరారు. వరంగల్ ఎయిర్‌పోర్టు పనుల గురించి ప్రస్తావించారు. మోదీతో భేటీ అనంతరం కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మెట్రోరైలు విస్తరణకు అనుమతులపై కేంద్రమంత్రితో చర్చించారు. మూసీ ప్రక్షాళన, పట్టణాభివృద్ధి సంబంధిత ప్రాజెక్టులపై ఖట్టర్‌తో రేవంత్ చర్చించారు.

## రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

- మెట్రో ఫేజ్-2 ను వెంటనే ఆమోదించాలి
- వివిధ ప్రాజెక్టులపై ప్రధానితో సీఎం చర్చలు
- ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- మనోహర్ లాల్ ఖట్టర్‌తో సీఎం రేవంత్ భేటీ



న్యూఢిల్లీ,జూన్11(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణ ప్రతిపాదనలను

మిగతా 12లో..

### పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో

# పాక్ నరమేధం

### మరోసారి కాల్పులకు తెగబడిన సైన్యం

### కాల్పుల్లో మరో 16మంది దుర్మరణం



న్యూఢిల్లీ,జూన్11(ప్రజాజ్యోతి): పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ప్రజలపై అక్కడి సైన్యం మరోసారి కాల్పులకు తెగబడింది. రావలాకోట్‌లోని ఈద్గా మైదానంలో కనీస అవసరాలు తీర్చాలని, ప్రాథమిక హక్కులను గుర్తించాలని ఆందోళన చేస్తున్న ప్రజలపై తుపాకులతో విరుచుకుపడింది. ఈ ఘటనలో 16 మంది ప్రాణాలు కోల్పోయారు. 37 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సరసమైన ధరకు గోధుమ పిండి, బియ్యం, విద్యుత్ అందించాలని, తమ ప్రాథమిక హక్కులను

మిగతా 2లో..

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

### డిఇవోలకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు

హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): డీఈఓలకు తెలంగాణ ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్.. డీఈఓలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు, విద్యా నాణ్యత మెరుగుదలకు అన్ని పాఠశాలల్లో అకాడమిక్ ప్యానెల్ తనిఖీలు నిర్వహించాలని మార్గనిర్దేశర చేశారు. ఏ పాఠశాలలోనూ ఉపాధ్యాయుల

మిగతా 2లో..

# అద్దె భవనాలకు ఇక స్వస్తి

ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు

### ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం
### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్నాయి,

మిగతా 2లో..

## ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దుచేస్తాం

- అక్కడి భూములు ఫార్మా కోసం సేకరించాం
- వాటిని మార్పు చేస్తే చట్టం ఒప్పుకోదు
- జర్నలిస్టులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలి
- మీనాక్ష నటరాజన్‌కు కాంగ్రెస్ వెన్నుపోటు
- వందకోట్ల ప్రజాధనంతో సీఎం సొంతిల్లు
- మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు



హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆర్ఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను కూడా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ భూములపై కేసులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు

మిగతా 12లో..


# సీబీఎస్ఈ ఆన్ స్క్రీనింగ్ లోపాలు

### బయటపెట్టిన 19 ఏళ్ల కుర్రాడు

### ఏకంగా కాన్పూర్ ఐఐటిలో జాబ్

కాన్పూర్,జూన్11(ప్రజాజ్యోతి): సీబీఎస్ఈ ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ మూల్యాంకన పక్రియలో లోపాలపై దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ లోపాలను బయటపెట్టిన యువతలో 19 ఏళ్ల నిసర్గ అధికారి కూడా ఒకరు. తాజాగా అతడిని ఐఐటీ కాన్పూర్ నియమించుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తమ సైబర్ డిఫెన్స్ రీసెర్చ్ సెంటర్

మిగతా 2లో..




# సంపాదకీయం

## మమత అరాచకాలకు కాంగ్రెస్ అండ !

మామూలు వావాయి చెప్పులు...ముతక చీర..చంకలో సంచీ వేసుకుని సామాన్య స్త్రీలా కనిపించే ఆహార్యంతో ..పదిహేనేళ్లపాటు బెంగాల్‌ను ఏలిని మమతా బెనర్జీ, ఆ రాష్ట్రాన్ని ఎంతమేరకు భ్రష్టు పట్టించాలో అంతగా భ్రష్టు పట్టించారు. ఏం సాధించారంటే ఏమీ లేదు. అధికారం కోసం ఎంతకైనా తెగించడం అలవాటు చేసుకున్నారు. సంసారం పిల్లలు లేరు. అయినా మేనల్లుడిని పెట్టుకుని బెంగాల్‌లో రాజ్యమేలారు. నందిగ్రామ్‌తో రాష్ట్రంలోకి పరిశ్రమలు రాకుండా అడ్డుకుని, ప్రజల్లో మంచి ఇమేజ్ సాధించి..అదే ప్రజలను రాచిరంపాన పెట్టిన రాక్షసిగా పేరుగడించారు. పదిహేనేళ్లుగా అధికార మదంతో తనకు తిరుగులేదనిపించారు. అన్నింటికి మించి భారత భద్రతకు విఘాతం కలిగించారు. పొరుగునే ఉన్న బంగ్లాదేశీయులు యధేచ్ఛగా బెంగాల్లోకి గోడదూకారు. ఇక్కడే తిష్టవేశారు. వారిని ఓటు బ్యాంకుగా మలచుకున్న మమత బెనర్జీ దేశానికి సవాల్ విసిరిన అక్రమ వలసదారుల ఆగడాలను గుర్తించలేదు. తనకు తిరుగులేదని భావించి అనరాచక పాలనకు తెరతీసారు. రేప్‌లు, మర్డర్లు, దోపిడీలు, దొమ్మీలు జరుగుతున్నా.. పట్టించుకోలేదు. సామాన్యులు భయంభయంగా బతికారు. బిజెపి దెబ్బతో ఇప్పుడు దిమ్మతిరిగి నేలమీద పడ్డారు. తన ఉనికికే సవాల్‌గా మారింది. దీంతో కాంగ్రెస్‌తో కాళ్బేరానికి వచ్చారు. అందుకే మమతాబెనర్జీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. టీఎంసీ సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన 3 రోజులకే మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం ఆమె అస్సాం సీఎం హిమంత శర్మతో సమావేశమయ్యారు. త్వరలో ఆమె బీజేపీలో చేరతారని సమాచారం. అస్సాంకు చెందిన సుష్మితా దేవ్ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సంతోష్ మోహన్ దేవ్ కుమార్తె. గతంలో ఆమె అస్సాంలోని సిల్చార్ నుంచి గెలుపొందారు. ఇకపై అస్సాంలోనే రాజకీయాలు చేస్తానని, బెంగాల్‌లో కాదని ఆమె స్పష్టం చేశారు. తాజాగా ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ దాదాపు టిఎంసి ఖాళీ అవుతోంది. నిజానికి ప్రాంతీయ పార్టీలు ఇంతగా దెబ్బతిన్న దాఖాలు ఏ రాష్ట్రం లోనూ లేవు. మమత మీద విశ్వాసం లేదంటే ఆమె ఎంతగా నియంతలా వ్యవహరించారో తెలిసిపోతోంది. ఇప్పటికే అసెంబ్లీలో ఎమ్మెల్యేలు వేరుకుంపటి పెట్టుకున్నారు. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. జగదీశ్ చంద్ర మసునియా, ఖలి ఉర్ రహమాన్, అబు తాహిర్ ఖాన్, పార్థ భౌమిక్, బాపి హల్దార్, మాలా రాయ్, మితాలీ బాగ్, దీపక్ అధికారి, కాలీపాద సోరేన్, జూన్ మాలియా, అరూప్ చక్రవర్తి, షర్మిలా సర్కార్, అసిత్ కుమార్, శతాబ్ది రాయ్, రచనా బెనర్జీ కూడా తిరుగుబాటుదారుల బృందంలో ఉన్నారు. టీఎంసీకి లోక్‌సభలో 28 మంది సభ్యులుండగా 19 మంది రెబల్స్‌గా ప్రకటించుకున్నారు. మరోవైపు పశ్చిమబెంగాల్ శాసనసభకు ఇటీవల ఎన్నికైన 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 64 మంది తిరుగుబాటు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో చీలికలు, నేతల రాజీనామాల నేపథ్యంలో ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేత సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు సమాచారం. మమతను దారికి తెచ్చుకోవడానికి, బెంగాల్లో కాలు మోపడానికి కాంగ్రెస్‌కు ఇదొక్కటే అవకాశం. అయితే ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయి, బీజేపీ పాలన ప్రారంభమైన దరిమిలా.. టీఎంసీలో అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. మరోవైపు బీజేపీ నుంచి ఒత్తిళ్లు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడమే పరిష్కారమని సోనియా సూచించినట్టు తెలిసింది. మరోవైపు, అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్‌తో భేటీ అయ్యారు.టీఎంసీ అగ్రనేతలుగా ఉన్న వారు పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ భవితవ్యంపై మమత తల్లడిల్లుతున్నారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు సాగాలన్నది మరింత ఇబ్బందికరంగా మారింది. 64 మంది ఎమ్మెల్యేలు.. రితబ్రత బెనర్జీ నేతృత్వంలో చీలిపోగా, 28 మంది ఎంపీల్లో 20 మంది కకోలీ ఘోష్ దస్తీదార్ నేతృత్వంలో విడిపోయి.. ఎన్డీయేకు మద్దతిస్తామని, తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖరాశారు. ఈ పరిణామాలతో టీఎంసీ పార్టీ మమత చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. చీలిక వర్గాలకు 'గుర్తింపు' లభిస్తే.. పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపైనా హక్కులు లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ఢిల్లీలో సోనియాగాంధీని కలుసుకుని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం బుధవారం కూడా మరోసారి ఇరువురు భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే సోనియాగాంధీ.. విలీన ప్రతిపాదనను మమత ముందు ఉంచారని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా బలమైన ప్రతిపక్షంగా బీజేపీని ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని ఆమె సూచించారని పేర్కొన్నాయి. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, మమతా బెనర్జీకి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలి పదవితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవులు ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టు తెలిపాయి. ఈ ప్రతిపాదనపై తక్షణమే నిర్ణయం తీసుకోలేనని, కొన్ని రోజుల సమయం కావాలని మమత కోరినట్టు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి. టీఎంసీ విలీన ప్రతిపాదన వార్తలపై బెంగాల్ కాంగ్రెస్ విభాగం సీనియర్ నాయకులు తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. అక్రమార్కులు, అన్యాయాలు చేసిన పార్టీని కాంగ్రెస్‌లో ఎలా కలుపుకొంటారని నిలదీస్తున్నారు. అధికారికంగా దీనిపై ప్రకటన వచ్చాక తమ నిర్ణయం వెల్లడిస్తామని కొందరు నేతలు తెలిపారు. దీంతో కాంగ్రెస్‌కు కూడా చిక్కులు తప్పేలా లేవు. గతంలో కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన మమత.. 28 ఏళ్ల కిందట 1998లో కాంగ్రెస్‌తో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. వరుసగా మూడు సార్లు బెంగాల్ ఎన్నికల్లో విజయం దక్కించుకుని అధికారంలోకి వచ్చారు.అయితే ఆమె పార్టీని కూడా సరిగా నడపలేరని తాజా పరిణామాలు రుజువు చేస్తున్నాయి. ఎన్నో అక్రమాలు చేఇవుంటే తప్ప ఇప్పుడు బిజెపికి భయపడాల్సిన అవసరం లేదు. కానీ అరాచక పాలన సాగించిన పాపానికి ఆమెకు భవిష్యత్ ఉంటుందా అన్నది అనుమానమే.

## మరోసారి భీకర దాడులు

# తప్పవు



మొదటిపేజీ తరువాయి..

అనుసరించిన వ్యూహంతోనే ఇరాన్‌ను నియంత్రణలోకి తీసుకుంటామన్నారు. ఇరాన్ నౌకాదళం, వాయుసేన, రాడార్, క్షిపణి నిరోధక వ్యవస్థలతో పాటు రక్షణ రంగానికి చెందిన అన్ని వ్యవస్థలు ఇప్పటికే నాశనమయ్యాయి. సమీప భవిష్యత్తులో ఖర్గ్ ద్వీపాన్ని, ఇతర చమురు కేంద్రాలను స్వాధీనం చేసుకుని ఆయా మార్కెట్లపై నియంత్రణ సాధిస్తాం. వెనెజువెలాలో చేసిన మాదిరిగానే ఇరాన్‌లో కూడా మా ప్రణాళిక ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పిన కొద్దిసేపట్లోనే ఆ హెచ్చరికలను నిజం చేశారు. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మంటలు చెలరేగాయి. ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై దాడులు చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఇవి ట్రంప్ ఆదేశాల మేరకు కేవలం ఆత్మరక్షణ కోసం చేశామని చెప్పింది. ఇరాన్ వ్యాప్తంగా ఉన్న ఆ దేశ సైనిక నిఘా సామర్థ్యాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, వాయు రక్షణ స్థావరాలపై ఈ దాడులు జరిపినట్లు స్పష్టం చేసింది.తమపై అమెరికా జరిపిన దాడుల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేసింది. ఇకపై ఈ మార్గంలో ప్రయాణించే అన్ని నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని వార్నింగ్ ఇచ్చింది. ఎవరైనా తమ మాటలను అతిక్రమిస్తే నౌకలను కాల్చేస్తామని చెప్పింది. హర్మూజ్‌ను దాటేందుకు ప్రయత్నించిన రెండు నౌకలపై దాడి చేసింది.మరోవైపు, అమెరికా దాడులకు ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంది. కువైట్‌లోని అలీ అల్ సలేం, అహ్మద్ అల్ జాబెర్ స్థావరాలు, బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ఎయిర్‌బేస్‌తో సహా అమెరికా సైనిక సంబంధిత 18 ముఖ్యమైన స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. అలాగే జోర్డాన్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌పై 12 బాలిస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించగా, ఆ స్థావరం ధ్వంసమైంది. ఈ మేరకు ఐఆర్‌జీసీ వెల్లడించింది.తమపై దాడులతో ఇరాన్ విరుచుకుపడుతుండడంతో కువైట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ దాడుల కారణంగా తమ గగనతలాన్ని మూసివేసినట్లు కువైట్ కువైట్ పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ గురువారం ప్రకటించింది. విమానాలను ఇతర విమానాశ్రయాలకు మళ్లిస్తున్నట్లు తెలిపింది. ఇరాన్ దురాక్రమణలకు కువైట్ గురవుతున్నందున ఈ ప్రాంతంలోని పౌర విమానయాన రాకపోకలపై సంభవించే ప్రమాదాల దృష్ట్యా ఈ చర్య తీసుకున్నామని స్పష్టం చేసింది.

## పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో

# పాక్ నరమేధం



మొదటిపేజీ తరువాయి..

గుర్తించాలని డిమాండ్ చేస్తూ ప్రజలు శాంతియుత నిరసన చేపట్టారు. పాక్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సైన్యం రంగ ప్రవేశంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ప్రజలపై సైన్యం విచ్చలవిడి కాల్పులకు తెగబడింది. మరోవైపు, మంగళవారం ఆందోళనలు చేస్తున్న ప్రజలపై పాక్ సైన్యం జరిపిన కాల్పుల్లో 30 మంది చనిపోయారు. మరో 200 మందికిపైగా గాయపడ్డారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని గురువారం నిరసనకారులు డిమాండ్ చేయగా తుపాకులతో వారి గళాన్ని పాక్ సైన్యం అణిచివేసింది. సైన్యం కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలోని రోడ్లు, పొలాలు రక్తసిక్తం కాగా బాధిత కుటుంబాలు తమ వారి కోసం రోదిస్తూ వెతుకుతున్న దృశ్యాలు అందరినీ కలచివేశాయి. రానున్న ప్రాంతీయ ఎన్నికల నేపథ్యంలో పాక్‌లో నిరసనలపై పాకిస్థాన్ ఉక్కుపాదం మోపడాన్ని, అమ్నెస్టీ ఇంటర్నేషనల్ తీవ్రంగా ఖండించింది. పాక్ అధికారులు మితిమీరిన బలప్రయోగానికి పాల్పడుతున్నారని, అసమ్మతి గళాలను అణచివేస్తూ ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించింది. పాక్‌లో ప్రజలపై దమనకాండను ఆపాలంటూ శ్రీనగర్‌లో ఉగ్రవాద బాధిత సంఘం సభ్యులు నిరసన తెలియజేశారు. సైన్యం కాల్పుల్లో చనిపోయినవారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, అక్కడ నెలకొన్న అరాచక పరిస్థితులకు నిరసనగా గురువారం సంపూర్ణ బంద్ పాటించారు. బలూచిస్థాన్‌లోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ప్రజా రవాణా స్తంభించింది. సంపూర్ణ బంద్, రవాణా స్తంభన కారణంగా ప్రావిన్స్ రాజధాని క్వెట్టాలోని మార్కెట్లు, రోడ్లు నిర్మానుష్యంగా కనిపించాయని వర్గాలు వెల్లడించాయి. క్వెట్టా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, కోల్ మైన్స్ అసోసియేషన్, అంజుమన్-ఎ-తజ్రాన్, ఎల్‌పీజీ అసోసియేషన్, యంగ్ డాక్టర్స్ అసోసియేషన్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు బలూచిస్థాన్‌లోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలు బంద్‌లో పాల్గొన్నాయి. "జాతీయ రహదారులపై సరకు రవాణా, ప్రజా రవాణా వాహనాలను అపహరించి తగులబెడుతున్నారు. వ్యాపారులు, దుకాణదారులకు బలవంతపు వసూళ్ల డిమాండ్లు వస్తున్నాయి. వైద్యులకు భద్రత లేదు.

గని కార్మికులు అసురక్షిత పరిస్థితుల్లో పనిచేస్తున్నారు. జూన్ 5న క్వెట్టా సివిల్ ఆసుపత్రిలో యాసిడ్ దాడికి గురైన డాక్టర్ మహ్నూర్ నాసిర్‌కు సంఘీభావం తెలిపేందుకు కూడా మేం ఈ సమ్మెను పాటిస్తున్నాం. ఈ ఘటన ప్రావిన్స్‌లోని అరాచక పరిస్థితిని ఎత్తిచూపుతోంది. మొత్తంగా చూస్తే ఈ ప్రావిన్స్‌లో చట్టం అనేదే లేనట్లుగా ఉంది. అంతేకాదు, మేం మానసిక ఒత్తిడి, ఆర్థిక అనిశ్చితి, అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాం. కానీ మా సమస్యలను వినడానికి ప్రభుత్వం ఎటువంటి నిర్దిష్ట చర్యలు తీసుకోలేదు" అని ఓ కమిటీ అధ్యక్షుడు తెలిపారు. మరోవైపు, జాతీయ రహదారులపై జరిగిన దోపిడీలు, హింస కారణంగా డజన్ల కొద్దీ సరకు రవాణా ట్రక్కులు, ప్రజా రవాణా బస్సులను కోల్పోయామని బలూచిస్థాన్ ట్రాన్స్‌పోర్టర్స్ అసోసియేషన్‌కు చెందిన హకీమ్ బలోచ్ తెలిపారు. తన కార్మికులు సురక్షితంగా లేరని ఆయన పేర్కొన్నారు.

# సీబీఎస్ఈ ఆన్ స్క్రీనింగ్ లోపాలు

మొదటిపేజీ తరువాయి..

నిసర్గ అధికారిని ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్, థ్రెట్ ఇంటెలిజెన్స్ ఇంజినీర్‌గా నియమిస్తున్నట్లు ఐఐటీ కాన్పూర్ వెల్లడించింది. దీనిపై ఈ విద్యాసంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ మహీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ.. 'నిసర్గ అధికారి ఎంతో నైపుణ్యం ఉన్న యువ ఇంజినీర్. అతడికి చిన్న వయసులోనే అద్భుతమైన సాంకేతిక సామర్థ్యాలున్నాయి. ఈ నియామకంతో సైబర్ సెక్యూరిటీ రంగంలో అతడికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. దీంతోపాటు మా విభాగం కూడా బలోపేతం అవుతుందని భావిస్తున్నాం. గతంలోనూ మా సైబర్ విభాగంలో ఇలా యువ ఇంజినీర్లను నియమించుకున్నాం అని వెల్లడించారు. కాంట్రాక్టు విధానంలో అతడిని ఐఐటీ కాన్పూర్ నియమించుకున్నట్లు యాజమాన్యం తెలిపింది. అయితే, అతడి వేతనం, ఇతర వివరాలను విద్యాసంస్థ వెల్లడించలేదు.నిసర్గ అధికారి ఈ ఏడాదే 12వ తరగతి పూర్తిచేశాడు. అతడి కుటుంబంలో ఎవరూ సైబర్ సెక్యూరిటీ రంగంలో లేరు. తల్లిదండ్రులిద్దరూ ఫైనాన్స్ రంగంలో పనిచేస్తున్నారు. కోడింగ్ మీదున్న ఆసక్తితో ఆరేళ్ల వయసు నుంచే దాన్ని నేర్చుకోవడం మొదలుపెట్టాడు. ఆరోతరగతికి వచ్చాక.. సైబర్ సెక్యూరిటీపై దృష్టిపెట్టాడు. 'క్యాప్చర్ ది ఫ్లాగ్' వంటి హ్యాకింగ్ పోటీల్లో పాల్గొని పలు బహుమతులు గెలుచుకున్నాడు. ఇటీవల సీబీఎస్ఈలోని ఆన్ స్క్రీన్ మార్కింగ్ పోర్టల్‌లో లోపాలను గుర్తించిన నిసర్గ.. ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన సైబర్ సెక్యూరిటీ విభాగం సెర్ట్-ఇన్ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో అతడి పేరు జాతీయ మీడియాలో మార్మోగింది. తాజా నియామకంపై నిసర్గ మాట్లాడుతూ.. 'ఫుల్‌టైమ్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో పనిచేయడం ఆనందంగా ఉంది. అయితే, వేతనం నేను అనుకున్న దానికంటే తక్కువగానే ఉందని పేర్కొన్నాడు.



# అద్దె భవనాలకు ఇక స్వస్తి



మొదటిపేజీ తరువాయి..

శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భవనాలల్లో, శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అ÷-దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండు డిఐజి, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నాలుగు వేల చదరపు అడుగుల నుంచి పది వేల చదరపు అడుగులు ఉండేలా ఒకే నమూనాలో నిర్మించాబోతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని త్వరలోనే క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించబోతున్నామని వెల్లడించారు.

## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

న్యూఢిల్లీ,జూన్11(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మహిళా అని కూడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు.

# ఏటా 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

## సీఎం రేవంత్‌కు బీఆర్ఎస్ నేతల సూటి ప్రశ్న

హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని అబద్దాలతో కాలం గడిపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ విమర్శించారు. గడిచిన రెండేళ్లలో ఉద్యోగ నియమకాలపై ముఖ్యమంత్రికి సవాలు విసిరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డి సుధీర్ రెడ్డి, మాదవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ రాజుతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రతి ఏటా 2 లక్షల



ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులందరూ నిరుద్యోగులకు హామీ ఇచ్చారని, నేటికి కేవలం 12 వేల 600 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇచ్చిన నోటిఫికేషన్లను మాత్రమే భర్తీ చేశారని ఆరోపించారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేస్తామని, దమ్ముంటే మీరు రాజీనామా చేయాలని ముఖ్యమంత్రికి డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నగరానికి దూరంగా ఫార్మాసిటీ కోసం స్థలాన్ని ఎంపిక చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఆనవాళ్లు కనిపించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ స్థలంలో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి పూనుకున్నారని వెల్లడించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ రూం , కేబుల్ బ్రిడ్జితో పాటు అనేక నిర్మాణ పనులను కేసీఆర్ చేపట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క కొత్త నిర్మాణ పనులు చేపట్టలేదని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన చేపట్టిందని కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రజలు నివశిస్తున్న ప్రాంతంలో తాగునీరు, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, శానిటేషన్ తదితర అభివృద్ధి చేపట్టాలని, జనాలు లేని చోట పనులు చేయడం సరైనది కాదని సూచించారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

అధికారిక వెబ్‌సైట్ల ద్వారా చెక్ చేసుకోవచ్చు. మే 13 నుంచి 21 వరకు నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 889 పరీక్షా కేంద్రాలలో 3,98,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. 17 స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలలో జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తిచేసిన బోర్డు.. సకాలంలో ఫలితాలను ప్రకటించింది. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఉపయోగించి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా తమ మార్క్స్ మెమోను సులువుగా చెక్ చేసుకోవచ్చు.

## కవిత టిఆర్ఎస్ పార్టీకి చిక్కులు

మొదటిపేజీ తరువాయి..

పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'టిఆర్ఎస్ అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీకి అధికారిక ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. టిఆర్ఎస్ పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే '-ఖా' పేరుతో నమోదైన మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా టిఆర్ఎస్ పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

మొదటిపేజీ తరువాయి..

కొరత ఉండకూడదని అన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు, సర్దుబాటు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పాఠశాల మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా నిర్వహించాలని నవీన్ నికోలాస్ దిశానిర్దేశర చేశారు. విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం బలోపేతం చేయడంతో పాటు ప్రీ-ప్రైమరీ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశిరచారు. యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర విద్యార్థుల హక్కుల పంపిణీని సకాలంలో పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, తయారీ, వడ్డింపు పక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని నవీన్ నికోలాస్ ఆదేశించారు. విద్యార్థుల నమోదు పెంపు కార్యక్రమాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల సంవత్సరంగా మార్చేందుకు సమష్టి కృషి, నిబద్ధతతో పనిచేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్ సూచించారు.

## దాడులు వద్దు, సాకులు చెప్పొద్దు

మొదటిపేజీ తరువాయి..

బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలను ఇరాన్ టార్గెట్ చేసిన నేపథ్యంలో గుటెర్రెస్ ఈ వ్యాఖ్యలు చేశారు. "పశ్చిమాసియా మరింత తీవ్రమైన సంక్షోభంలోకి కూరుకుపోతోంది. ఆ పర్యవసానాలు ఆ ప్రాంతాన్ని దాటి మరింత దూరం విస్తరిస్తున్నాయి. ఈ వారం పశ్చిమాసియాలో విస్తృతమైన దాడులు జరిగాయి. దీంతో పరిస్థితి మరింత దిగజారింది. దీంతో కాల్పుల విరమణ అనేది ఒక చిన్నపాటి మంటలా మారింది. ఈ చిన్నపాటి మంట పూర్తిస్థాయి మంటగా మారే ప్రమాదాన్ని మనం తక్కువ అంచనా వేయకూడదు. అన్ని పక్షాలు దౌత్యపరమైన పరిష్కారం కోసం కృషి చేయాలి. ఇకపై దాడులు వద్దు. దాడులకు సాకులు చెప్పొద్దు. " అని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెర్రెస్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.



## వైద్య సిబ్బందికి అధికారుల కీలక దిశానిర్దేశం



హెచ్ ఈ ఓ పవర్ రవీందర్

**నేరడిగొండ జూన్ 11 (ప్రజా జ్యోతి):** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం ఆశా కార్యకర్తల నెలవారీ సమీక్షా సమావేశాన్ని ఆరోగ్య శాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో హెచ్ఈఓ పవార్ రవీందర్, హెల్త్ సూపర్ వైజర్ సంతోష్, ఫీమేల్ హెల్త్ సూపర్‌వైజర్ స్వర్ణలత, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక తదితరులు పాల్గొని ఆరోగ్య సేవలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ప్రజారోగ్య పరిరక్షణకు సిబ్బంది నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెలలో ఇప్పటివరకు 29 టీబీ కఫం (తేమడ) నమూనాలను సేకరించినట్లు వెల్లడించారు. అదేవిధంగా, జూన్ 28న నిర్వహించబోయే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందుకు సంబంధించి బూత్ స్థాయి కార్యకలాపాలను ముందస్తుగా సమీక్షించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

## పాఠశాలల్లో పారిశుద్ధ పనులు చేపట్టాలి

– ఓ రత్నాకర్ రావు





**ఖానాపూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి) :** జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో, పాఠశాలలో కోరినేషన్ సరిగా చేయాలనీ ఖానాపూర్ మండల పంచాయతీ అధికారి చిట్యాల రత్నాకర్ రావు మేరకు మండలంలోని కోలం గూడా బీర్ నంది రంగపేట గ్రామ పంచాయతీలలో పాఠశాల గ్రామాలతో పాటు ఇందిరమ్మ గృహ నిర్మాణాలు గ్రామపంచాయతీ రికార్డులను గురువారం స్వయంగా పరిశీలించారు పాఠశాలల పునర్ ప్రారంభానికి రెండు రోజుల ముందే మొత్తం పరిసరాలను శుభ్రం చేసి ఉంచాలని రత్నాకర్ రావు ఆదేశించారు ఇందులో పంచాయతీ కార్యదర్శులు దేవేందర్ రెడ్డి మహేష్ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## ర్యాలీకి ఆదివాసీ సంఘాలకు ఎలాంటి సంబంధం లేదు





**జన్నారం, జూన్11(ప్రజాజ్యోతి) :** ఈ నెల 10 బుధవారం జరిగిన ర్యాలీకి మండలంలో ఉన్న నాలుగు ఆదివాసీ సంఘాలకు, 9 తెగలకు ఎలాంటి సంబంధం లేదని రాయిసెంటర్ సార్మేడి కొమ్ముగూడెంకు చెందిన పూసమ్ సోనేరావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు రాయిసిడం కాళీ, ఆదివాసి సంఘం మండల అధ్యక్షుడు యశ్వంథ్ రావు, రాజ్ గొండ్ సేవాసమితి అధ్యక్షుడు హన్మంతరావు, ఉపాధ్యక్షుడు వసంత్ లు తెలిపారు. గురువారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసి సంఘాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ర్యాలీకి పిలుపునిచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పైని కోరారు. మండల ఆదివాసీ సంఘాలకు సమాచారం ఇవ్వకుండా చేసే ర్యాలీలకు మండల ఆదివాసీలు, స్పందించవద్దని భవిష్యత్తులో మరొకసారి ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,బొజ్జు,ధర్ము,రాజేశ్వర్, ఆనంద్ రావు, భగవంతరావు, గంగు, మహేష్, భారిక్ రావు, జంగు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## మోదీ పాలనలో అభివృద్ధి - సంక్షేమమే లక్ష్యం

– దేశ ప్రజల విశ్వాసంతోనే మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చింది
– రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు





**మంచిర్యాల, 11, జూన్ (ప్రజాజ్యోతి) :** మోదీ పాలనలో అభివృద్ధి -- సంక్షేమమే లక్ష్యం అని, దేశ ప్రజలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ఉన్న అపార విశ్వాసం వల్లే భారతీయ జనతా పార్టీ వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మోదీ ప్రభుత్వం దేశ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనకు 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గురువారం మంచిర్యాల పట్టణంలోని హోటల్ సురభిలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం దేశంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయలను వెచ్చించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, రైల్వే వ్యవస్థ విస్తరణ, నూతన విమానాశ్రయాల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి అనేక కీలక కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారుల నిర్మాణం, అమృత్ భారత్ పథకం కింద మంచిర్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధి వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. దేశ వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న బీజేపీకి ప్రజల ఆదరణ మరింత పెరుగుతోందని, ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గాజుల ముకేష్ గౌడ్, దుర్గం అశోక్, ఎనగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వరావు, తుల ఆంజనేయులు, పెద్దపల్లి పురుషోత్తం, కస్తూరి నాగరాజు, బోట్ల అనిత, సంజీవరావు, పట్టి వెంకటకృష్ణ, వైద్య శ్రీధర్, అమిరిశెట్టి రాజ్‌కుమార్, కుర్రె చక్రవర్తి, మోటపలుకుల తిరుపతి, బెల్లంకొండ మురళి, దేగ బాపు, మోతె సుజాత, నాంపల్లి శ్రీనివాస్, కమలకరావు, కర్ర లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపల్ రూటే సపరేటు

– పార్టీల వారీగా ఖరారు కానీ కోప్షన్ సభ్యులు – నలుగురు సభ్యులకు 27 నామినేషన్ల దాఖల్
– బిజెపి చైర్ పర్సన్, బిఆర్ఎస్ వైస్ చైర్మన్, అయ్యే కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్




**ఖానాపూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి) :** ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో, మున్సిపల్ పాలక వర్గం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలలోను నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో వినూత్న తీర్పునిచ్చి ఇక్కడి ఓటర్లు ఆశ్చర్యప రుస్తూ రెండు నెలల క్రితం జరిగిన చైర్మన్ వైస్ చైర్మన్ ఎంపిక లోను బిజెపి బి అర్ ఎస్ ఒకటై చైర్మన్ బిజెపి బి ఆర్ఎస్ వైస్ చైర్మన్ తీసుకున్నారు నలుగురు కోప్షాన్ సభ్యుల ఎంపిక కాక సయోధ్య కుదరక 27 మంది నామినేషన్లు వేసి మళ్లీ వినూత్నంగా ఖానాపూర్ వైపే ప్రజల చూపు పడేలా వింత చేశారు. ఇందులో 11 మంది మహిళలు 16 మంది పురుషులు మాజీ వార్డు సభ్యులు మాజీ కౌన్సిలర్లు మాజీ సర్పంచ్ తో పాటు తదితరులు దరఖాస్తు చేసుకున్నా రు నలుగురు కోఆప్షన్లలో ఇద్దరు పురుషులు ఇద్దరు మహిళలు కాగా మైనారిటీ కోటాలో ఇద్దరు,జనరల్ గా ఇద్దరు మహిళా పురుషులు కావాల్సి ఉంది గడచిన చైర్మన్ వైస్ చైర్మన్ ల ఒప్పంద ప్రకారం నాలుగు కోఆప్షన్ సభ్యుల్లో రెండు బిజెపి రెండు టీఆర్ఎస్ కాగా ప్రస్తుతం ఈ రెండు పార్టీలకు పొత్తు కుదరక కోప్షాన్ల నిర్ణయం కాక బిజెపి కాంగ్రెస్ తో కలిసి కో ఆప్షన్ ప్రక్రియ చేపట్టుకోనున్నారని తెలిసింది నిర్మల్ జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో ఖానాపూర్ నియోజకవర్గానికి అధికార పార్టీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జు పటేల్ నాయకత్వం వహించగా, గడిచిన ఎన్నికల్లో అధికార పార్టీని కంగు తినిపించి బిజెపి బిఆర్ఎస్సళ్లు మున్సిపాలిటీ సొంతం చేసుకున్నారు కోప్షన్ ఎన్నికలు గడిచిన పొత్తుల పరంగా సునాయా సంఘ జరగాల్సి ఉండగా బి ఆర్ఎస్ బిజెపి నాయకత్వాలు మధ్య పడక కాంగ్రెస్ బిజెపి ఒకటై తల రెండు కో పోప్షన్లను పంచుకునే అవకాశం ఉందని పరశులకు భావిస్తున్నారు. మరోసారి పదవులకు కాదేది సిద్ధాంతం పార్టీ జెండాలంటూ వినూత్న రీతిలో ఖానాపూర్ కో ఆప్షన్ సభ్యులు తీర్పు రానుందా ఈనెల 17 లేదా 18 తేదీలలో తేల నుందని తెలుస్తుంది ఏం జరగనుందొ కో ఆప్షన్ సభ్యుల ఎంపిక వరకు వేచి చూడాల్సిందే ఏది ఏమైనా ఖానాపూర్ రూటే సపరేటన్న చందంగా ఈ ఎన్నిక మారింది. బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు రితిష్ రాథోడ్ , టిఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ అధికార పార్టీ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ఏం చేయనున్నారని పట్టణ ప్రజలు వీక్షిస్తున్నారు.

# సిర్పూర్(టి), లక్ష్యం పూర్, వెంకట్రావుపేట్‌లో ఎంపీడీఓ, సత్య నారాయణ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ









– పాల్గొన్న వివిధ శాఖల సంబంధిత అధికారులు

**సిర్పూర్ (టి) నియోజకవర్గ జూన్ 10, ప్రతినిధి ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని లక్ష్మంపూర్, వెంకటరావు పేట్,సిర్పూర్ (టి) మేజర్ గ్రామ పంచా యతీలో ప్రజా పాలన ప్రత్యేక ప్రణాళిక లో భాగంగా ఎంపీడీఓ,,పి. సత్యనారాయణ అధ్యక్ష తన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచు లు, ఉపసర్పంచ్లు, వార్డు మెంబర్లు, ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ఎంపీడీఓ,పి. సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన బిప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో ప్రతిరోజూ అభివృద్ధి, సంక్షేమం ప్రజా అవగా హన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం నిరంతర కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.గ్రామ ప్రజల సహకారం, సూచనలు భాగస్వామ్యంతో సిర్పూర్ (టి)లక్ష్మింపూర్, వెంకట్రావు పేట్‌లను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రతి గ్రామస్తు డు భాగస్వామి కావాలని ఆయన కోరారు.గ్రామ సభలో గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామ సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజల నుండి వచ్చిన వినతులు, సూచనలను అధికారులు స్వీకరించి వాటి పరిష్కా రానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ ప్రశాంత్, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, ఏపీఓ,ఐకెపి సీసీలు, ఏఈ ఆర్డబ్ల్యూఎస్,ఏఈ హెచ్, ఏఈఓ అగ్రికల్చర్, ఎల్ఎం ఎలక్ట్రిసిటీ, ఎమ్మార్వై, ఎస్టి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ఎస్సై సాగర్, ఏఈ మిషన్ భగీరథ,మెడికల్, స్కూల్ హెడ్మాస్టర్లు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, వార్డ్ మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ శ్రీ భక్తు రాంచందర్ గారు, ఎంపీడీవో శ్రీ సంతోష్ రెడ్డి గారితో కలిసి అర్హులైన ఐదుగురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.

ప్రభుత్వం కల్పిస్తున్న గృహ నిర్మాణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరితగతిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ గ్రామసభలో వ్యవసాయ, విద్యుత్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని తమ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సేవలు మరియు ప్రజలకు అందుబాటులో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు అందిస్తూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని వక్తలు పేర్కొన్నారు.

# శత్రువును సైతం ప్రేమించే గొప్ప గుణం విజిత్‌రావుది

– అహంకారం లేని వ్యక్తిత్వం – మంచి మంచిర్యాలకు రూపకర్త
– ఘనంగా యువనేత నడిపెల్లి విజిత్‌కుమార్ జన్మదిన వేడుకలు – మంచిర్యాల బీఆర్ఎస్ కార్పొరేషన్ సిటీ అధ్యక్షుడు గాదె సత్యం







**మంచిర్యాల, 11, జూన్ (ప్రజాజ్యోతి) :** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్‌కుమార్ జన్మదిన వేడుకలను మంచిర్యాల కార్పొరేషన్ బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, కార్పొరేషన్ సిటీ అధ్యక్షుడు గాదె సత్యం నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాదె సత్యం మాట్లాడుతూ, శత్రువులను సైతం ప్రేమతో గెలుచుకునే గొప్ప గుణం విజిత్‌కుమార్‌కు ఉందన్నారు. దాదాపు 20 సంవత్సరాల పాటు ఆయన తండ్రి ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించిన ప్పటికీ, ఎప్పుడూ అధికార పెత్తనం ప్రదర్శించకుండా సాధారణ కార్యకర్త లతో కలిసి మెలిసి ఉండే వ్యక్తిత్వాన్ని అలవర్చుకున్నారని కొనియాడారు. అహంకారానికి దూరంగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే యువనేతగా విజిత్‌కుమార్ గుర్తింపు పొందారని తెలిపారు. మంచిర్యాల అభివృద్ధి, యువత సంక్షేమం, ప్రజా సేవల పట్ల ఆయనకు ఉన్న అంకితభావం ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, టిబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజిత్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# జిల్లా కేంద్ర లైబ్రరీలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చర్యలు





**మంచిర్యాల, 11, జూన్ (ప్రజా జ్యోతి) :** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ గత పర్యటనలో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్ర లైబ్రరీని గురువారం సందర్శించిన సందర్భంగా అక్కడ చదువుతున్న విద్యార్థులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థుల ఇబ్బందులపై సానుకూలంగా స్పందించిన ఎంపీ, వాటిని తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు అవసరమైన వాష్‌రూమ్‌లు, తాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేయగా, సంబంధిత అధికారులతో కలిసి వాటి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్లను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. మంచిర్యాల జిల్లా నుంచి అధిక సంఖ్యలో యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్‌లో పోస్టుల సంఖ్య పెంచే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి కృషి చేస్తానని తెలిపారు.విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ హామీ ఇచ్చారు.

# రాష్ట్రస్థాయిలో నిలిచిన ఆదర్శ ఆణిముత్యాలు

**కుంటాల జూన్ 11 (ప్రజాజ్యోతి) :** ఆదర్శ పాఠశాల రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు తెచ్చిన విద్యార్థినిలు, కుంటాల పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థినిలు ర్యాంకుల మోత మోగించారు ఇటీవల విడుదలైన 2026 ఇంటర్మీడియట్ ఫలితలలో ప్రభంజనం సృష్టించరు (కే) శ్వేత. ఎంపీసి 470/466 మార్కులతో స్టేట్ ర్యాంక్, (సౌజన్య) బైపీసి 470/436స్టేట్ ర్యాంక్ (జి)గంగోత్రి ఎంఈసి, 500/480 (జే)మనీష సిఈసి 500/485 సస్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలను,తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎత్రాజ్ రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.



జి మనిష, సిఈసి,485/500



జి.గంగోత్రి ఎంఈసి 485/500



వి.సౌజన్య బైపిసి 436/470



కె.శ్వేత ఎంపిసి 466/470

## నేరడిగొండ శివాలయంలో బిజెపి శ్రేణుల ప్రత్యేక పూజలు



**నేరడిగొండ, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** భారతదేశంలోనే అత్యధిక కాలం ప్రధానమంత్రిగా సేవలందిస్తూ దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న నరేంద్ర మోదీ నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ గురువారం నేరడిగొండ మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నేరడిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.

ఈ సంద ర్భంగా ఆలయంలో అర్చకులు ప్రధాని మోదీ పేరిట ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్, జిల్లా కార్యదర్శి గాదె శంకర్, మండల ఉపాధ్యక్షులు అడెపు రమేష్, గూడ రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రజింత్, కార్యదర్శి జాదవ్ భీం రావ్, టౌన్ అధ్యక్షులు బాక్రే శేఖర్, సరసాని మహేందర్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో నిలిచిన ఆదర్శ ఆణిముత్యాలు




**కుంటాల జూన్ 11 (ప్రజాజ్యోతి) :** ఆదర్శ పాఠశాల రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు తెచ్చిన విద్యార్థినిలు , కుంటాల పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థినిలు ర్యాంకుల మోత మోగించరు, ఇటీవల విడుదలైన 2026 ఇంటర్మీడియట్ ఫలితలలో ప్రభంజనం సృష్టించరు (కే) శ్వేత. ఎంపీసి 470/466 మార్కులతో స్టేట్ ర్యాంక్, (సౌజన్య) బైపీసి 440/436స్టేట్ ర్యాంక్ (జి)గంగోత్రి ఎంఈసి, 500/480 (జే)మనీష సిఈసి 500/485 సస్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలను, తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎత్రాజ్ రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో గుట్ట పక్క తాండ వాసి సజీవ దహనం



**సోనాల, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** సోనాల మండలంలోని గుట్టపక్క తాండ నివాసి అయినా పవార్ జవార్ సింగ్, రెండు లారీలు ఢీకొన్న ఘటనలో సజీవ దహనమయ్యాడు. నిర్మల్ రూరల్ మండలం, మేడిపల్లి గ్రామ సమీపంలోని 44వ జాతీయ రహదారిపై, గురువారం ఉదయం రెండు లారీలు ఢీకొనడంతో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో జవార్ సింగ్ అగ్నికి ఆహుతి అయ్యాడు. టైర్ పంచర్ కావడంతో రోడ్డు పక్కన నిలిపిన ఆలుగడ్డల లారీని, వెనక నుంచి మక్కల లోడుతో వెళ్తున్న లారీ వేగంగా ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. మృతునికి ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నట్టు సమాచారం. ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## కుమారి గ్రామంలో ఘనంగా 'బడిబాట' కార్యక్రమం

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**నేరడిగొండ జూన్ 11(ప్రజాజ్యోతి) :** గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో 'బడిబాట' కార్యక్రమాన్ని గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడేపు రవిలు ముఖ్య అతిథులుగా హాజరై, ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలోని ప్రతి వీధివీధినా తిరుగుతూ బడిబాట ర్యాలీని నిర్వహించారు. బడి వయసు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలంటూ ఈ సందర్భంగా నినాదాలు చేశారు.

**ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి.. :** ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శైలేందర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. ప్రభుత్వ బడుల్లో చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన గ్రామస్తులకు వివరించారు. "ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావంతులైన, ఎంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన అందుతుంది. ప్రస్తుత కాలానికి అనుగుణంగా మన ప్రభుత్వ బడిలో కూడా ఇంగ్లీష్ మీడియం తరగతులను నిర్వహిస్తున్నాం. కాబట్టి, ప్రైవేటు పాఠశాలలకు పంపించి అనవసరంగా డబ్బులు వృథా చేసుకుని ఆర్థికంగా నష్టపోవద్దు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడికే పంపి, ఉచిత విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఠాకూర్ గంగా సింగ్ సార్ , లింగం సార్, రవీందర్ రెడ్డి సార్, సరిత మేడం విద్యార్థులు, మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదాముల వద్ద లారీల నిరీక్షణకు చెక్..

- వరి ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, జూన్ 11 (ప్రజాజ్యోతి): గోదాముల వద్ద లారీలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం వనపర్తి మండలం



చిట్యాల గ్రామ శివారులోని లక్ష్మీనరసింహ రైస్‌మిల్ గోదామును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడ కొనసాగుతున్న వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. గోదాం వద్ద లారీలు అధిక సంఖ్యలో వేచి ఉండటాన్ని గమనించిన కలెక్టర్, అన్లోడింగ్ పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. లారీల రద్దీని తగ్గించేందుకు కొన్ని వాహనాలను ఇతర గోదాములకు మళ్లించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్ఓ) కాశీ విశ్వనాథ్‌కు ఆదేశించారు. అలాగే హమాలీల సంఖ్యను పెంచి, లారీలు ఎక్కువ రోజులు నిరీక్షించాల్సిన పరిస్థితి లేకుండా పనులను సత్వరంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరి సహకారం అవసరం

- ప్రతి చిన్నారి పాఠశాలలో ఉండాలి.. పనిస్థలాల్లో కాదు: ఎస్పీ సునిత రెడ్డి

వనపర్తి, జూన్ 11 (ప్రజాజ్యోతి): బాల కార్మిక వ్యవస్థ సమాజానికి శాపమని, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, స్వేచ్ఛాయుత బాల్యం అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అవగాహన వాల్ పోస్టర్‌ను గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో



ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ పిల్లల బాల్యాన్ని, భవిష్యత్తును దోచుకునే సామాజిక దురాచార మని అన్నారు. ప్రతి చిన్నారి విద్యను అభ్యసిస్తూ ఆనందంగా ఎదిగే హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. బాల కార్మికులను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి వారిని తిరిగి విద్యా ప్రవాహంలోకి తీసుకురావడంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. బాల కార్మిక రహిత సమాజ నిర్మాణమే నిజమైన అభివృద్ధికి నాంది అని పేర్కొన్న ఆమె, పిల్లల చేతుల్లో పనిముట్లు కాకుండా పుస్తకాలు ఉండేలా అందరూ కృషి చేయాలని కోరారు. బాల్యాన్ని కాపాడి బాల కార్మికత్వాన్ని పూర్తిగా నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు, సఖి షెల్టర్ అడ్మినిస్ట్రేటర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

డీఈఓ సర్క్యులర్ జారీ.. జర్నలిస్టుల హర్షం

నారాయణపేట ప్రతినిధి, జూన్ 10 ప్రజా జ్యోతి నారాయణపేట జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందు రాజులు సర్క్యులర్ జారీ చేశారు. ఈ నిర్ణయంపై జిల్లాలోని జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యాశాఖ అధికారికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులు సమాజానికి సమాచారాన్ని అందించే క్రమంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజాసేవలో భాగస్వాములవుతున్నారని, వారి కుటుంబాలకు విద్యా పరంగా కొంత ఊరట కల్పించే ఉద్దేశంతో ఫీజు రాయితీ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) జిల్లా కమిటీ ఇటీవల జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు కె. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ కన్వీనర్ రాజేష్, ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యులు నక్క శ్రీనివాస్, రాష్ట్ర డిజిటల్ మీడియా సభ్యులు రఘు గణప, ప్రచార కార్యదర్శి సురేష్, జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ తదితరులు డీఈఓను కలిసి సమస్యను వివరించారు. జర్నలిస్టుల పిల్లలలో ఒకరికి



ఉచితం, మరొకరికి ఫీజులో 50 శాతం ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం రెయితీ ఉంటుందన్నారు.ఫీజు రాయితీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సంఘం ప్రతినిధుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందురాజులు, జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించేలా సంబంధిత సర్క్యులర్‌ను జారీ చేశారు. అనంతరం ఆ సర్క్యులర్ ప్రతులను జర్నలిస్టు ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో స్పందించి సర్క్యులర్ జారీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందురాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల జిల్లాలోని అనేక మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గి, వారి పిల్లల విద్యాభ్యాసానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో కూడా ఇదే విధమైన సహకారం అందించాలని కోరుతూ విద్యాశాఖ అధికారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టు ప్రతినిధులు, సభ్యులు డీఈఓ నిర్ణయాన్ని స్వాగతించారు.

# కేంద్ర నిధుల ద్వారానే గ్రామాలు అభివృద్ధి

-సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అబద్ధపు మాటలు చెప్పడం ఆపాలి: ఎంపీ డీకే అరుణ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 11 (ప్రజా జ్యోతి): నేడు ఈ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి జరుగుతుందంటే కేంద్ర నిధుల ద్వారానేనని, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం



నిధులు ఇవ్వడం లేదని ప్రజలను మభ్య పెట్టేందుకు అబద్ధపు మాటలు చెప్పుకొస్తుందని ఎంపీ డీకే అరుణ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం సామన్ పల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన పంచాయతీ బిల్డింగ్, 5 లక్షల సిసి రోడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రాజేశ్వరి,ఉప సర్పంచ్ నర్సింలు బిజెపి జిల్లా పార్టీ నాయకులతో కలిసి గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు బూటకపు హామీలను ఇస్తూ రాష్ట్రంలో గద్దెనెక్కిన కాంగ్రెస్ సోనియమ్మ జన్మదిన ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఇచ్చిన ఆరు హామీలను అమలు పరుస్తామని చెప్పినటువంటి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ఒక్క ఆమెని కూడా నెరవేర్చలేదని ఉచిత బస్సు సౌకర్యం అంటూ ఊరించి ఆర్డినరీ ఎక్స్‌ప్రెస్ లకే ప్రయాణం పరిమితి చేశాడని రెండింతలు చార్జీలు పెంచి మగవారికి ఇబ్బంది చేశాడని రాష్ట్రంలో రోడ్లపై తక్కువ బస్సులను తిప్పడం వల్ల గ్రామాలకు వెళ్లే బస్సులు రావడంలేదని ప్రజలు మొరపెట్టుకుంటున్నారన్నారు. తక్కువ బస్సులు నడుస్తున్నందున బస్సుల్లో ప్రయాణించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అని అన్నారు. 18 ఏళ్లు దాటిన మహిళలకు రెండున్నర వేలు ఇస్తామని చెప్పి 30 నెలలు కావస్తున్న నేటికీ ఆ పథకం అమలు లేదని వృద్ధులకు వికలాంగులకు ఆసరా పింఛన్లు పెంచుతామన్న హామీ నేటికీ అమలు కాలేదని నేడు గ్రామీణ ప్రాంతాలలో గ్రామ పంచాయతీల భవనాలు, అంగన్వాడి భవనాలు, మహిళా సంఘాల భవనాలు, సిసి రోడ్లు, రైతు వేదిక,స్మశాన వాటికతో మొదలుకొని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం,అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పోషకాహారం అందిస్తూ అన్ని విధాలుగా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గానీ ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి నిష్పక్షపాతంగా కేంద్ర నిధుల అందిస్తూ ఈ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగే విధంగా నరేంద్ర మోడీ పనిచేస్తున్నారన్నారు. కేంద్రం నిధులు ఇస్తున్నది చెప్పుకోలేక ప్రజలను మభ్య పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలలో కేంద్రం నిధులు ఇవ్వడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆమె అన్నారు. కేంద్ర



ప్రభుత్వం నిధులు ఇవ్వకుంటే జీతాలు కూడా ఇవ్వలేరని ప్రజలకు అబద్ధాలు చెబుతూ వారిని మభ్య పెట్టేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. గత పది ఏళ్ల పాలనలో కేసీఆర్ అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసి ఈ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో గద్దెనెక్కేందుకు ఆరు గ్యారెంటీలు 420 హామీలు అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా ఎక్కడ కూడా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది అన్నారు. ఈ దేశంలో మొట్టమొదటిసారి భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం అనేక సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చింది,వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రిగా ఈరోజు నరేంద్ర మోడీ భారతదేశ ప్రజల ఆధార విమానాలతో విశ్వాసంతో నమ్మకంతో ఈ దేశానికి నరేంద్ర మోడీ ఇలాంటి నాయకత్వం అవసరమని దేశ ప్రజలంతా మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ దేశ ప్రధానిగా మూడోసారి ఎన్నికై మొన్నటితో 4399 రోజులు 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారని, ఈ దేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికై అత్యధిక రోజులు అధికారంలో ఉన్నటువంటి మొట్టమొదటి ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించారని, మళ్లీ రాబోయే రోజుల్లో నాలుగోసారి కూడా దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని అదేవిధంగా తెలంగాణ గడ్డపై కూడా బిజెపి జెండా ఎగురుతుందని ఆ దిశగా దేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేశ్వరి ఉప సర్పంచ్ నర్సింలు,బిజెపి జిల్లా మహిళా కార్యదర్శి లక్ష్మి , నాయకులు రతన్ పాండు రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి,పడకుల శ్రీనివాస్,రాజశేఖర్ రెడ్డి, బలరాం రెడ్డి,కర్నే స్వామి,ప్రతాప్ రెడ్డి, వెంకట్రాములు,భాస్కర్, కావలి వెంకటేష్ తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- ఎంఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం
- జంగమాయపల్లి ట్రెంచ్ పనులు, పామిరెడ్డిపల్లి రహదారిని పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జూన్ 11 (ప్రజాజ్యోతి): జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) కింద చేపడుతున్న అభివృద్ధి పనులను





వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దమందడి మండలంలోని జంగమాయపల్లి అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కింద నీటి నిల్వ కోసం చేపడుతున్న ట్రెంచ్ (కందకాల) తవ్వక పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కార్మికుల హాజరు నమోదు, ట్రెంచ్‌ల తవ్వకాల నాణ్యతను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కూలీలతో నేరుగా మాట్లాడి పనుల స్వరూపం, పని వేళలు, ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ఉపాధి హామీ పనుల ప్రదేశాల్లో కార్మికులకు తాగునీరు, ప్రథమ చికిత్స, నీడ వంటి మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

పామిరెడ్డిపల్లి–బలిజపల్లి రహదారి పనుల పరిశీలన

అనంతరం పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద చేపడుతున్న పామిరెడ్డిపల్లి–బలిజపల్లి రహదారి నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగవంతం చేయడంతో పాటు మరింత మంది కార్మికులను సమీకరించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ తరహా రహదారి అభివృద్ధి పనులను ఇతర మండలాల్లో కూడా అమలు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం అమలులో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్, డీఆర్డీఓ ఉమాదేవి, డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం
- ఆసుపత్రి నిర్మాణాన్ని వేగవంతం చేయండి

నాగర్ కర్నూల్ జూ న్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి కల్వకుర్తిలో అభివృద్ధి పనులపై నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు.ఆకస్మిక తనిఖీ,లో గురువారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణ మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలులో నాణ్యతకు





అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన సంక్షేమ సేవలు అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదని కల్వకుర్తి పట్టణ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, క్యాటిల్ మార్కెట్‌ను సందర్శించిన కలెక్టర్ ఆయా పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి ప్రాజెక్టు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి కావాలని, వాటి నిర్వహణలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.మొదటగా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన కలెక్టర్, షాపుల కేటాయింపు విధానం, వినియోగ పరిస్థితులు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ వాణిజ్య సముదాయం ద్వారా స్థానిక యువతకు, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు విస్తరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న దుకాణాలను కార్పొరేషన్ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన కేటాయించి ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. నిర్మాణ పనుల పురోగతిపై ఇంజినీర్లతో మాట్లాడిన ఆయన, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అవసరమైతే నిర్మాణ సామగ్రి, సిబ్బందిని పెంచి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తదుపరి పట్టణంలోని క్యాటిల్ మార్కెట్‌ను సందర్శించిన కలెక్టర్ అక్కడి సదుపాయాలను పరిశీలించారు. పశువుల కొనుగోలు, విక్రయాల కోసం వచ్చే రైతులు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. మార్కెట్‌లో పరిశుభ్రతను కాపాడటంతో పాటు తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అభివృద్ధి పనులు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకురావాలంటే నాణ్యత, పారదర్శకత, సమయపాలన కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి పనిని బాధ్యతాయుతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల , మున్సిపల్ కమిషనర్ అహ్మద్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెటింగ్, ఐకెపి, గృహ నిర్మాణ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు .

## రైతుల శ్రమకు తగ్గ ఫలితం దక్కాలి

- నాణ్యతతో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన

నాగర్ కర్నూల్ జూన్ 11( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు చెల్లింపులు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకం ప్రక్రియ, ధాన్యం నాణ్యత పరీక్షలు పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రయోజనం ప్రతి అర్హ రైతుకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం లభించేలా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం కల్వకుర్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన సామగ్రి, సాంకేతిక సహకారం లబ్ధిదారులకు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరలోనే తమ సొంత గృహాల్లో నివసించే అవకాశం కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వారికి భద్రమైన నివాసం అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కేవలంకాగితాలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని, అందుకోసం అధికారులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పనుల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపి, వారి అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం,,కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల , మున్సిపల్ కమిషనర్ అహ్మద్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెటింగ్, ఐకెపి, గృహ నిర్మాణ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.



# వడదెబ్బతో యువకుడి మృతి..

## బాధిత కుటుంబానికి అభయ ఫౌండేషన్ చేయూత

**వరంగల్ సిటీ, జూన్ 11(ప్రజాజ్యోతి) :** నగరంలో ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బల కారణంగా ప్రాణనష్టాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో వరంగల్ నగరంలోని లేబర్ కాలనీ ప్రాంతానికి చెందిన గుండేటి మధు కుమార్ వడదెబ్బకు గురై తీవ్ర అస్వస్థతకు లోనై మృతి చెందడం జరిగింది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న మధు కుమార్ అకాల మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. మధు కుమార్ మృతి విషయం తెలిసిన వెంటనే అభయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంబు కీర్తి స్పందించి, బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ట్రస్ట్ ప్రతినిధులు మృతుడి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ట్రస్ట్ చైర్మన్ అంబు కీర్తి ఆదేశాల మేరకు అభయ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ శ్రీలేఖ ఆధ్వర్యంలో గురువారం బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు. మానవతా దృక్పథంతో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అభయ ఫౌండేషన్, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభినందించారు.



సమాజంలో సేవాభావంతో ముందుకు సాగుతూ అవసరమైన వారికి చేయూతనందించడం తమ ప్రధాన లక్ష్యమని ట్రస్ట్ బాధ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు, సిబ్బంది, మధు కుమార్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇమ్మడి సంతోష కుటుంబానికి బీఆరెస్ పార్టీ ఆర్థిక సహాయం అందజేత..



**సంగెం, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామానికి చెందిన ఇమ్మడి సంతోష ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబాన్ని పరామర్శిస్తూ గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,సామాజిక కార్యకర్తలు గ్రామ ప్రముఖులు కలిసి మానవతా దృక్పథంతో రూ.6,700 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బీఆరెస్ గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ..కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.బీఆరెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలకు ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైన ఆర్థికంగా సహకరించడం మరువదు అన్నారు.భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పసునూటి అశోక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు,జనగాం పద్మ శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ,శాబోతు ఉమా శ్రీనివాస్ మాజీ సర్పంచ్,సంబరాజు అజయ్ కుమార్ డీలర్,బందెల రమేశ్ బాబు మండల ప్రచార కార్యదర్శి,అలివేలు శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ,ఇమ్మడి సుమన్ కార్యదర్శి,వేల్పుగొండ గణేష్,ఇమ్మడి బాబు వార్డు సభ్యుడు,బోనాల రేణుకా యాదగిరి మాజీ వార్డు సభ్యురాలు,బోనాల రాజు,శాబోతు రంజిత్ కుమార్ వార్డు సభ్యుడు,తదితరులు పాల్గొన్నారు

# చింతలపల్లిలో నర్సరీ తనిఖీ..

- ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలి
- డిఆర్డిఓ కె.నాగపద్మజ



**సంగెం, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కె.నాగపద్మజ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్సరీలో పెరుగుతున్న మొక్కల నాణ్యతను, రకాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలం నాటికి ప్రతి ఇంటికి కనీసం 6 మొక్కలను పంపిణీ చేయాలని, అందుకు తగ్గట్లుగా నర్సరీలో మొక్కలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.నర్సరీలో ఇంకా ఎక్కువ సంఖ్యలో మొక్కలు పెంచాలని, అటవీ జాతులతో పాటు పండ్ల మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.వేసవి దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా నిత్యం నీరు అందించాలని, పర్యవేక్షణలో ఏమరపాటు తగదని సిబ్బందిని హెచ్చరించారు.ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శి,ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి పరిశీలన

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్
- మున్సిపల్ కార్యాలయం, దామెర చెరువు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన సముదాయం సందర్శన





**పరకాల, జూన్ 11, (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ గురువారం పరకాల మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, ఆర్డీఓ డి.ఎస్. వెంకన్న, ఇతర అధికారులు మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం మున్సిపల్ చైర్మన్‌తో కలిసి కలెక్టర్ మున్సిపల్ కార్యాలయంలోని పలు విభాగాలను సందర్శించి వాటి పనితీరు, సేవల నిర్వహణను పరిశీలించారు. కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మొక్కల నర్సరీని పరిశీలించి పచ్చదనం పెంపొందించే చర్యలను పరిశీలించారు. అదేవిధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) కోసం ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న దామెర చెరువు కట్ట బండ్, నాలా, కాలువ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్, అధికారులతో కలిసి పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు.తదుపరి అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన సముదాయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, నిర్మాణ పనుల స్థితిగతులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ఆరెపల్లి సుమన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (ప్రజా జ్యోతి) :** గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో పీసీ పీఎన్‌డీటీ మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు అమలుపై వైద్య, పోలీస్, ఐఎంఎ, మాలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీసీ పీఎన్‌డీటీ చట్టం మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రైవేట్ మరియు ప్రభుత్వ వైద్య సంస్థలు నమోదు ప్రక్రియను పూర్తి చేసి, చట్టపరమైన మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించారు. వైద్య సేవలు ప్రజలకు నాణ్యంగా, పారదర్శకంగా అందించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా.మధుసూదన్, ఐఎంఎ అధ్యక్షులు డా.కె.ఎస్. కిరణ్, మాలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సదానందం, డిప్యూటీ వైద్యాధికారి డా. శ్రీదేవి, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# టెండర్ విధానంతో సంక్షోభంలోకి చేనేత రంగం

## కాంగ్రెస్‌పై బీజేపీ నేతల విమర్శలు



**వరంగల్ సిటీ, జూన్ 11(ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఓపెన్ టెండర్ విధానం వల్ల తెలంగాణ చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో పడిందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆరోపించారు. వరంగల్ నగరం కొత్తవాడలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఐదు రోజులుగా మగ్గాలు బంద్ చేసి ఆందోళన చేస్తున్న చేనేత సహకార సంఘాల కార్మికులకు బీజేపీ నాయకులు గురువారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ, టెస్కో ద్వారా కొనుగోలు చేయాల్సిన యూనిఫాంలు, కార్పెట్లు, బెడ్‌షీట్లను ఓపెన్ టెండర్ల ద్వారా కొనుగోలు చేయడం వల్ల వేలాది చేనేత కుటుంబాలు ఉపాధి కోల్పోయాయని విమర్శించారు. వరంగల్ కార్పెట్లకు అంతర్జాతీయ స్థాయిలో జీఐ ట్యాగ్ ఉన్నప్పటికీ స్థానిక సహకార సంఘాలకు ఆర్డర్లు ఇవ్వకుండా ప్రభుత్వం అన్యాయం చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, మంత్రి కొండా సురేఖ చేనేత రంగ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. చేనేత ఉత్పత్తుల కొనుగోలులో ప్రవేశపెట్టిన ఓపెన్ టెండర్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, గతంలో మాదిరిగానే టెస్కో ద్వారా కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లు, విద్యాసంస్థలకు అవసరమైన కార్పెట్లు, బెడ్‌షీట్ల ఆర్డర్లను వరంగల్ చేనేత సహకార సంఘాలకే కేటాయించాలని, నేతన్నలకు బీమా, నూలు సబ్సిడీ పథకాలను పునరుద్ధరించాలని కోరారు. అలాగే పెండింగ్ బకాయిలు, రుణమాఫీ అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే సచివాలయ ముట్టడికి కూడా వెనుకాడబోమని గంట రవికుమార్ హెచ్చరించారు. ఇట్టి దీక్ష కార్యక్రమంలో పద్మశాలి సంఘం పెద్దలు యేలుగం వెంకటమల్లు, యేలుగం సాంబయ్య, అడిగొప్పల సంపత్, యేలుగం చిన్న భద్రయ్య, దువ్వల రాజేందర్, మాటేటి రాములు, కందగట్ల నరసయ్య, బూర వేణు మాధవ్, కోదూరి రమేష్, ఆకునూరి జయరాం, ఈగ మల్లేశం, డీఎస్ మూర్తి, బేతి అశోక్, వడ్నాల నరేందర్ మరియు బిజెపి రాష్ట్ర నాయకులు రత్నం సతీష్ షా, తాబేటి వెంకట గౌడ్, కనుకుంట్ల రంజిత్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, బైరి నాగరాజు, జిల్లా నాయకులు శ్యామ్ సుందర్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, మాదాసు రాజు, అంకాల జనార్ధన్, కొంతం సంగీత్, దేశాయిపేట మండల అధ్యక్షులు విప్ప సుధాకర్, బీజేపీ నాయకులు మార్త ఉషారాణి, బండి సుజాత, కందగట్ల మల్లికార్జున్ పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సమీక్ష
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే ప్రధాన లక్ష్యం

**పరకాల, జూన్ 11, (ప్రజా జ్యోతి) :** పరకాలలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అత్యాధునిక వైద్య పరికరాలు, మెరుగైన మౌలిక వసతులతో త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం పరకాలలో నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్పర్సన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, ఆర్డీవో డి.ఎస్. వెంకన్న, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆరోగ్యశ్రీ నిధుల ద్వారా రూ.79.18 లక్షల వ్యయంతో వైద్య పరికరాల కొనుగోలు, అత్యవసర మందుల నిల్వలు, శస్త్రచికిత్సలకు అవసరమైన పరికరాలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై అధికారులు, కమిటీ సభ్యులతో చర్చించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల సంఖ్య, ప్రతిరోజూ వైద్య సేవల కోసం వచ్చే రోగుల వివరాలు, నెలవారీ ప్రసవాలు, శస్త్రచికిత్సల సంఖ్య, మందుల నిల్వలు, నూతన ఆసుపత్రికి అవసరమైన అదనపు పరికరాలు, అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్ల గణాంకాలు, ఆసుపత్రి పరిధిలోని మండలాల వివరాలను ఎమ్మెల్యే సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన బిల్లులు, రికార్డులను పరిశీలించారు. బిల్లులు, రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై సూపరింటెండెంట్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల ఏరియా ఆసుపత్రి ద్వారా ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.



వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా అనస్థీషియా వైద్యుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన అన్ని మందులు ఆసుపత్రిలో నిల్వ ఉంచాలని ఆదేశించారు. గత నెలలో నూతన ఏరియా ఆసుపత్రిని సందర్శించి, అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులు, అభివృద్ధి పనుల వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన ప్రతి రశీదు, బిల్లు, రికార్డును పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అభివృద్ధి పనులను సంబంధిత ఏజెన్సీలు వేగవంతంగా పూర్తి చేసి ఆసుపత్రిని త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అదేవిధంగా పరకాలలో అసంపూర్తిగా ఉన్న మార్కెట్ భవన సముదాయం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే సూచించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య నిపుణుల సంఖ్య, శస్త్రచికిత్సలు, ప్రసవాల గణాంకాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి నిర్వహణ, సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ బాలకృష్ణ, నాగరాణి, రాఘవరెడ్డి, పుష్పలత, టీజీఎంఐడీసీ ఈఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో నాణ్యమైన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలి



- జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన
- ప్రణాళికల తయారీలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం
- ప్రోగ్రామ్ మేనేజర్ జానకీరామ్
- మంచి ప్రణాళికే గ్రామాభివృద్ధికి తొలిమెట్టు
- ఎంపీడీవో కూచన ప్రకాశ్

**రాయపర్తి, జూన్ 11 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నాడు "గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల (జీపీడిపి)తయారీ పై వివిధ లైన్ డిపార్ట్‌మెంట్‌ల (వివిధ ప్రభుత్వ శాఖల) అధికారులతో ఒక రోజు ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. రాయపర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కూచన ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వరంగల్ జిల్లా పంచాయతీ అధికారి (డి పి ఓ) కటకం కల్పన, ప్రోగ్రామ్ మేనేజర్ జానకీరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన మాట్లాడుతూ గ్రామాల సమగ్ర ప్రగతిని దృష్టిలో ఉంచుకుని, పూర్తి నాణ్యతా ప్రమాణాలతో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. వివిధ శాఖల నిధులు, పథకాలను అనుసంధానం చేసుకోవడం ద్వారా గ్రామాభివృద్ధి వేగవంతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రోగ్రామ్ మేనేజర్ జానకీరామ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను కేవలం ఏకపక్షంగా కాకుండా, గ్రామాల్లోని ప్రతి ఒక్క పౌరుడిని, ముఖ్యంగా మహిళలు, వెనుకబడిన వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజాస్వామ్యయుతంగా తయారు చేయాలని కోరారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కూచన ప్రకాశ్ మాట్లాడుతూ.. ఒక పక్కా ప్రణాళికే ఆ గ్రామ అభివృద్ధికి తొలిమెట్టు అని స్పష్టం చేశారు. ఇందుకోసం పంచాయతీ కార్యదర్శులు, లైన్ డిపార్ట్‌మెంట్‌ల అధికారులు క్షేత్రస్థాయిలో అందరినీ సమన్వయం చేసుకుంటూ, గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, ఉపాధి, పారిశుధ్యం తదితర అంశాలతో కూడిన నివేదికను రూపొందించాలని సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వివిధ లైన్ డిపార్ట్‌మెంట్‌ల మండల స్థాయి అధికారులు, కొత్తూరు మరియు మైలారం గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మరియు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నుండి ఆశిష్, సీనియర్ నాలెడ్జ్ మేనేజర్, అనిల్ కుమార్ రీసెర్చ్ అనలిస్ట్ మరియు శేఖర్ కన్సల్టెంట్ పాల్గొన్నారు.

# మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే మీ పిల్లలను చేర్పించండి

- ప్రభుత్వ కళాశాలలో చేర్పించడం, విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేయడం
- ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల ఇంటింటి ప్రచారం



**రాయపర్తి జూన్ 11 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే విధ్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు సుశిక్షితులైన అధ్యాపకుల చే విద్యా బోధన చేయడం జరుగుతుందని ,తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించి అభివృద్ధికి బాటలు వేయాలని రాయపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మండలంలోని గ్రామాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పెరిక వేడు గ్రామంలోప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అడ్మిషన్ కోసం ఈ రోజు పెరికవేడు లో ఇంటింటా ప్రచారం. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బైరి సుధాకర్, సునిల్ రెడ్డి పాల్గొన్నారు.

# మేదరి మోహన్ బాబు భౌతికకాయానికి డిఆర్డీఓ నాగపద్మజ నివాళి..

- బాధిత కుటుంబానికి రూ.30,000 తక్షణ సహాయం అందజేత



**సంగెం, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** సంగెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు మేదరి మోహన్ బాబు భౌతికకాయాన్ని గురువారం గౌరవ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి (డిఆర్డీఓ) కె. నాగ పద్మజ, అడిషనల్ డిఆర్డీఓ రేణుకా దేవి సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.మోహన్ బాబు గారి అకాల మరణం పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.?ఈ కష్టసమయంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా 30,000 (ముప్పై వేల రూపాయల) నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ, డీపీఎంలు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత, కార్యదర్శి ఉమ, సీసీలు మరియు వీఓఏలు పాల్గొని మృతుని ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

# కేజీబీవీ సంగెంలో ఘనంగా అడ్మిషన్ మేళా..సక్సెస్ మీట్

**బాలికల ఉజ్వల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యకు కేజీబీవీలు బాటలు - ప్రత్యేక అధికారి కె.నీలిమ**




**సంగెం, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** సంగెం మండల కేం ద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో ప్రత్యేక అధికారి కె.నీలిమ అధ్యక్షతన శనివారం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల మధ్య సమయంలో "అడ్మిషన్ మేళా మరియు సక్సెస్ మీట్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్ర మం ద్వారా వరంగల్ జిల్లాలోని 10 కేజీబీవీల బాలికల విద్యాభివృద్ధి, భవిష్యత్తు అవకాశాలు, ప్రభుత్వ విద్యా పథకాలపై విద్యార్థినులు, తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఆశయంతో ప్రభుత్వం కేజీబీవీలను ఏర్పాటు చేసిందని అధికారులు తెలిపారు. కేజీబీవీలో విద్యార్థినులకు పూర్తిగా ఉచిత విద్యతో పాటు సురక్షితమైన వసతి, నాణ్యమైన భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, విద్యా సామగ్రి ప్రభుత్వం అందించే వివిధ రకాల సౌకర్యాలపై ఈ మేళాలో అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలోని 10 కేజీబీవీల పాఠశాలల్లో విద్యార్థినుల చదువుతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మరియు పోటీ పరీక్షలపై అవగాహన వంటి అంశాలలో విద్యార్థినులను నిరంతరం ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. అడ్మిషన్ మేళాలో భాగంగా వరంగల్ జిల్లా లోని 10 కేజీబీవీల పాఠశాలల్లో చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించిన పూర్వ విద్యార్థినుల విజయగాథలను తల్లి దండ్రులకు వివరించనున్నారు. కేజీబీవీ ద్వారా ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు ఎలా సులువైన మార్గం ఏర్పడుతుందో తెలియజేస్తారు. గతంలో కేజీబీవీలో చదివి సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకున్న విద్యార్థినుల అనుభవాలను కూడా పంచుకుంటూ, నూతనంగా చేరే బాలికలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ విద్యాసంస్థలలో అందుతున్న ఈ అద్భుతమైన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి బాలిక చదువుకొని సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో కేజీబీవీలు కృషి చేస్తున్నాయని, కావున శనివారం జరిగే ఈ అడ్మిషన్ మేళాకు తల్లిదండ్రులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సీతానగరం గ్రామానికి సాగునీరు విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి



మునగాల, జూన్ 11 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా మునగాల మండలం సీతానగరం గ్రామంలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పరిధిలో ఉన్న సాగునీటి కాలువకు తగినంత నీరు అందకపోవడంతో సుమారు 100 ఎకరాల వ్యవసాయ భూమి సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కాలువపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువలో నీటి ప్రవాహం లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొన్నదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నీటి విడుదల చేపట్టకపోతే మరింత నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పందించి, సీతానగరం గ్రామ సాగునీటి కాలువకు వెంటనే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని గ్రామ రైతులు కోరుతున్నారు. ఈ మేరకు ఎన్ఎస్‌యూఐ – బ్లాక్ కాంగ్రెస్ మునగాల మండల అధ్యక్షుడు గోగుల లక్ష్మణ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించి, రైతుల సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఫోన్ దొంగిలించి మని యాప్ ల ద్వారా డబ్బులు దొంగిలిస్తున్న ముఠా అరెస్ట్

### నిందితుల నుండి రెండు లక్షల 70 వేల నగదు, 27 స్మార్ట్ ఫోన్స్, ఒక కారు స్వాధీనం

తుంగతుర్తి, జూన్ 11, (ప్రజా జ్యోతి): తుంగతుర్తి నుండి సూర్యాపేటకు వెళ్లే బస్సులో సాధారణ ప్రయాణికుల్లాగా ప్రయాణిస్తూ రైతుల మొబైల్ లను అపహరించి మొబైల్ ఫోన్లో ఉన్న గూగుల్ పే, ఫోన్ పే మినీ యాప్ లను గుర్తించి రెండు లక్షల 70 వేల రూపాయలను డబ్బులను దొంగలించి గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో అనుమానాస్పదంగా కారులో తిరుగుతున్న ముగ్గురి నిందితులను గుర్తించి అరెస్టు చేసి విచారించడంతో రైతుల ఫోన్లను దొంగిలించి మోసం చేస్తున్న సంఘటన బయట పడింది.దీంతో నిందితులను అరెస్టు చేసి జిల్లా కేంద్రంలో ఎస్పీ సమక్షంలో నిందితులను ప్రవేశపెట్టి వారి నుండి డబ్బులను రికవరీ చేశారు, ఈ మేరకు జిల్లా ఎస్పీ నర్సింహ మాట్లాడుతూ... నిందితులైనా డోన్ విలేజ్ నంద్యాల జిల్లాకు చెందిన పాముల రాము, తో పాటు మరో ఇద్దరు మైనర్ బాలురు తో కలిసి గత నెలలో తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన రైతు ఉప్పల ఉప్పలయ్య గత నెల 22వ తేదీన సూర్యాపేట నుండి తుంగతుర్తి మీదుగా అన్నారం గ్రామానికి బస్సులో వెళ్లే సమయంలో మార్గం మధ్యలో సెల్ ఫోన్ దొంగతనానికి గురైంది, వరి ధాన్యం అమ్మగా వచ్చిన డబ్బులు బ్యాంక్ అకౌంట్ లో ఉన్నాయి.ఫోన్ దొంగిలించిన వ్యక్తులు అదే రోజు రైతు ఫోన్ లో ఉన్న మని యాప్ యూపిఐ ల పిన్ నంబర్ గుర్తించి, దాని ద్వారా దఫాల వారీగా 1 లక్ష 80 వేల రూపాయలు డబ్బులు నిందితుల తెలిసిన వారి వివిధ అకౌంట్ లలోకి పంపి డ్రా చేసినారు. దీనిపై తుంగతుర్తి పీస్ నందు బాధితుడు పిర్యాదు చేసినాడు. మరొక వ్యక్తి తుంగతుర్తి గ్రామానికి చెందిన వ్యాపారి దుగ్యాల వెంకటేశ్వరరావు తుంగతుర్తి నుండి సూర్యాపేటకు బస్సులో వెళ్లే క్రమంలో వేలుగుపల్లి గ్రామ శివారులో వెళ్ళేసరికి అతని ఫోన్ దొంగతనానికి గురైంది.ఇతని బ్యాంక్ లో ఉన్న డబ్బు రూ.97800/- మని యాప్ ల ద్వారా ఇతర అకౌంట్ లకు పంపి దొంగతనం చేసినారు. దీనిపై తుంగతుర్తి పీస్ నందు బాధితుడు పిర్యాదు చేయగా ఐటి చట్టాల ప్రకారం రెండు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఉదయం.

తుంగతుర్తి సబ్-ఇన్‌స్పెక్టర్, జిల్లా సి.సి.ఎస్ సిబ్బంది కలిసి తుంగతుర్తి బస్టాండ్ వద్ద వాహన తనిఖీలు చేపట్టగా తుంగతుర్తి వైపు నుండి ఒక మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు (నెంబర్: TS12EJ9817) పై అనుమానం వచ్చి తనిఖీ చేయగా, అందులో ఉన్న ముగ్గురు (03) నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారించగా ఈ నిందితులు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఉండే బస్టాండ్ ల ప్రయాణికుల ను లక్ష్యంగా చేసుకుని మొబైల్ ఫోన్లను దొంగతనం చేస్తారు. బాధితులు తమ ఫోన్లకు సులభంగా ఊహించగలిగే స్క్రీన్ లాక్ పిన్ లేదా గూగుల్ పే, ఫోన్ పే (పేటీఎం) లాంటి యాప్‌లకు



సులభమైన యూపీఐ పిన్ పెట్టుకుంటే, నిందితులు వాటిని తెరుస్తారు. ఆ యాప్స్ ద్వారా పెట్రోల్ బంకులు మరియు బట్టల దుకాణాలకు డబ్బులను బదిలీ చేసి, ఆయా వ్యాపార సంస్థల నుండి నగదును చేతికి తీసుకుంటారు. ఇదేవిధంగా తుంగతుర్తి ప్రాంతానికి చెందిన రైతు ఉప్పల ఉప్పలయ్య యొక్క మొబైల్ ను దొంగలించి మొబైల్ ఫోన్ లో ఉన్న మని యాప్ పిన్ గు గుర్తించి దాని ద్వారా ₹1,80,000/- దొంగిలించారు, తుంగతుర్తి కి చెందిన వ్యాపారి దుగ్యాల వెంకటేశ్వరరావు ఫోన్ దొంగిలించిన ఫోన్ ద్వారా ₹97,000/- చొప్పున మోసపూరితంగా బదిలీ చేసి దొంగిలించారు. వారు నుండి 2 లక్షల 70 వేల నగదు, 27 సెల్ ఫోన్లు, ఒక కారు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు, బస్సులలో ప్రయాణం చేసే ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని మొబైల్ ఫోన్లను దొంగలించి ఆ ఫోన్లో ఉన్న మనీ యాప్ ల యొక్క పిన్ నెంబర్లను చేధించి తద్వారా తెలిసిన వారి అకౌంట్లకు డబ్బులు బదిలీ చేసిk దొంగతనాలకు పాల్పడుతున్నారు. కావున ప్రజలు బ్యాంక్ ఖాతాలు ఉపయోగించే మొబైల్ లకు బలమైన సీక్రెట్ పిన్ నెంబర్లు పెట్టుకోవాలని కోరారు, ఇట్టి కేసు పర్యవేక్షణ చేసిన డిఎస్పీ ప్రసన్న కుమార్ ను, కేసు చేదనలో బాగా పని చేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, హరికృష్ణ, తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్, పోలీస్ టెక్నికల్ టీం ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ సాగర్ రావు, కానిస్టేబుల్ మల్లేష్, ఆనంద్, శివ, సతీట్, ప్రభాకర్, మహేష్, సైదులు, రవి లను ఎస్పీ అభినందించారు.

## గ్రామ పాలన అధికారిపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి



మోత్కూరు, జూన్ 11 (ప్రజా జ్యోతి): వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాదన్నపేట చెరువు లో అక్రమంగా మొరం మట్టిని తరలిస్తున్న వారిని ఆపడానికి వెళ్లిన గ్రామ పాలన అధికారి నరసింహ స్వామి పై, ఇతర రెవెన్యూ అధికారులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ దాసరి వీరన్న ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని అన్నారు. ఆయన వెంట జీపీవో లు సూరారం యాదయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీ జనరల్ శ్రీనివాస చారి, సత్యనారాయణ, నరసింహ, డి.వెంకన్న, మామిడాల ఎల్లయ్య, రాజయ్య, బందెల విరస్వామి, తదితరులు పాల్గొన్నారు..

## రెడ్లకుంట ఎత్తిపోతల పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే నిర్మాణ సంస్థలపై కఠిన చర్యలు

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం**

**రాత్రి పగలు తేడా లేకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి**

**రాబోయే మూడు మాసాల్లోగా రైతులకు సాగునీరు అందించాలి**

**కోదాడ నియోజకవర్గంలో వందల కోట్లతో రికార్డు స్థాయి ప్రగతి పనులు**

కోదాడ0 రూరల్, జూన్ 11( ప్రజాజ్యోతి ) : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ పరిధిలోని రెడ్లకుంట ఎత్తిపోతల పథకం పనులను మరింత వేగవంతం చేసి రాబోయే మూడు మాసాల నాటికి కచ్చితంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులు మరియు నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. స్థానిక శాసనసభ్యుని తండ్రి అనారోగ్యంతో చికిత్సాలయంలో చేరడం వల్ల ఈ కార్యక్రమానికి రాలేకపోయారని, అందువల్లనే తానే స్వయంగా ప్రజాప్రతినిధి తరఫున ఇక్కడికి వచ్చి ప్రగతి పనులపై క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించినట్లు మంత్రి




స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రగతి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఐదేళ్ల కాలంలో ఎవరూ ఊహించని రీతిలో రికార్డు స్థాయిలో నిధులు వెచ్చించి అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నామని వెల్లడించారు. కేవలం ఎత్తిపోతల పథకాలు, ఆనకట్టల కోసమే సుమారు నూట ఇరవై కోట్ల రూపాయల నుండి నూట డెబ్బై కోట్ల రూపాయల వరకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించామని వివరించారు.

ప్రస్తుతం క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల నడకపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పుడు కొనసాగుతున్న వేగంతో ముందుకు సాగితే అనుకున్న సమయానికి పనులు పూర్తి కావడం అసాధ్యమని నిర్మాణ సంస్థలకు తేల్చి చెప్పారు. పనుల వద్ద తక్షణమే రాత్రి వేళల్లో కూడా పనిచేసేలా



విద్యుత్ దీపాల సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి పగలు అనే తేడా లేకుండా నిరంతరం పనులు జరిగేలా చూడాలని ఆదేశించారు. రాబోయే మూడు నెలల కాలంలోగా పనులు పూర్తి కాకపోతే బాధ్యులకు ఎంతమాత్రం మంచిది కాదని, కఠినమైన చర్యలు ఉ ంటాయ ని హెచ్చ ్చరించారు. రెడ్లకుంట ఎత్తిపోతల పథకం ద్వారా మొత్తం పది వేల నాలుగు వందల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అ ందుతుంద ని మంత్రి వివరించారు. దీని ద్వారా మొత్తం ఆరు గ్రామాల్లోని వెయ్యి నాలుగు వందల ఎనభై ఆరు రైతు కుటుంబాలకు శాశ్వత సాగునీటి లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఇందులో సామాజిక వర్గాల వారీగా రెండు వందల తొంభై అగ్రవర్ణ కుటుంబాలు, రెండు వందల ఇరవై వెనుకబడిన తరగతుల కుటుంబాలు, ముప్పై గిరిజన కుటుంబాలు, నాలుగు వందల నలభై ఆరు పట్టిక కులాల రైతు కుటుంబాలకు మేలు జరుగుతుందని గణాంకాలతో సహా వెల్లడించారు. గ్రామాల వారీగా చూస్తే దూరకుంట పరిధిలో అరవై ఆరు ఎకరాలు, నల్లగొండ గూడెం, పరిధిలో వెయ్యి నాలుగు వందల ఎకరాలు, కాపుగల్ పరిధిలో వెయ్యి ఆరు వందల ఎనిమిది ఎకరాలు, కుంచిపూడి పరిధిలో నాలుగు వందల ఎకరాలు, రెడ్లకుంట పరిధిలో ఐదు వందల డెబ్బై ఆరు ఎకరాలు, చిరియాల పరిధిలో నాలుగు వందల పది ఎకరాల భూములకు ఈ పథకం ద్వారా పుష్కలంగా సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు.

దీనితో పాటు అనంతగిరి, కోదాడ మండలాల పరిధిలో యాభై నాలుగు కోట్ల రూపాయల భారీ వ్యయంతో చేపట్టిన రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకం ద్వారా మరో ఐదు వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే పనులు వేగంగా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. ఈ పథకం కింద అనంతగిరి మండలంలోని గొండ్రాల , కొత్తగూడెం, బచ్చగూడెం, బచ్చగూడెం తండా, మొగలాయికోట, శాంతినగర్, లక్కారం అనే ఎనిమిది గ్రామాలతో పాటు కోదాడ మండలంలోని చిమిరియాల, నల్లబండగూడెం , తమరుబండపాలెం ,అనే మూడు గ్రామాల రైతులకు సాగునీటి కష్టాలు తీరుతాయన్నారు. ఈ పథకం ద్వారా నూట ఎనిమిది గిరిజన కుటుంబాలు, రెండు వందల ఎనభై తొంభై పట్టిక కులాల కుటుంబాలు, నూట పదహారు వెనుకబడిన తరగతుల కుటుంబాలు, వెయ్యి రెండు వందల ఇతర సామాజిక వర్గాల రైతు కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయని వివరించారు. నియోజకవర్గ కేంద్రమైన కోదాడ పట్టణంలో ఇరవై ఆరు కోట్ల రూపాయల వ్యయంతో వంద పడకల ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన యాభై కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిష్టాత్మక జవహర్ నవోదయ విద్యాలయ భవన సముదాయ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. చిలుకూరు గుట్టల ప్రాంతంలో రెండు వందల కోట్ల రూపాయల భారీ నిధులతో నూతన విద్యా విధానానికి ప్రతీకగా యంగ్ ఇండియా సమీకృత వసతి గృహ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దెబ్బతిన్న పాత ఎత్తిపోతల పథకాలన్నింటికీ మరమ్మతులు పూర్తి చేశామని, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కొత్త రహదారులు నిర్మించామని వివరించారు. గతంలో మంజూరైన మూడు వేల ఐదు వందల ఇళ్లతో పాటు, తాజాగా పేదల గృహ నిర్మాణాల కోసం శాసనసభ్యురాలి విజ్ఞప్తి మేరకు మరో రెండు వందల కొత్త ఇళ్లను మంజూరు చేయడానికి అనుమతులు జారీ



చేసినట్లు మంత్రి ప్రకటించారు. కోదాడ నియోజకవర్గ ప్రజలతో తనకు దశాబ్దాలుగా ఎంతో సుదీర్ఘమైన, ఆత్మీయమైన వ్యక్తిగత అనుబంధం ఉందని మంత్రి భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు. తాను గతంలో ఈ ప్రాంతంలో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసినప్పుడు ఇప్పుడున్న వారిలో చాలా మంది చిన్న పిల్లలని, నాటి నుండి నేటి వరకు ఇక్కడి భూములను సుభిక్షం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు. ఈ ప్రగతి సమీక్షా సమావేశంలో నీటిపారుదల శాఖ ప్రధాన ఇంజనీర్, ఉన్నతాధికారులతో పాటు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఆర్డీవో సూర్యనారాయణ, వంగవీటి రామారావు, టీపీసీసీ డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, చీఫ్ ఇంజనీర్ నాగభూషణం, డి ఈ పంతుల్య, గ్రామ సర్పంచ్ పోలంపల్లి కుటుంబరావు, మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మందలపు శేషయ్య,సాధినేని అప్పారావు, గంగవరపు లక్ష్మణరావు, పలువురు సర్పంచులు, అధికారులు,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ వాహనాలపై కొట్టాలలో నిషేధం..

**బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి**

**కొట్టాల గ్రామ పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం**

**సాయంత్రం వేళల్లో ఉచిత ట్యూషన్ల ఏర్పాటు**


మర్రిగూడ, జూన్ 11(ప్రజాజ్యోతి ): బడి ఈడు ఉన్న పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని మర్రిగూడ మండల పరిధిలోని కొట్టాల గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు ఏకగ్రీవంగా తీర్మానించారు. కొట్టాల గ్రామ సర్పంచ్ కె. లింగయ్య అధ్యక్షతన గ్రామ ప్రజలు, యువకులు, సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో జరిగిన ఉమ్మడి సమావేశంలో గ్రామాభివృద్ధి, విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొట్టాల గ్రామంలోని బడి ఈడు కలిగిన పిల్లలందరినీ తప్పనిసరిగా



ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని గ్రామస్తులంతా కలిసి ఏకగ్రీవంగా నిర్ణయించారు. పిల్లల తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడికి పంపేలా అవగాహన కల్పించారు.

**ప్రైవేట్ వాహనాలపై నిషేధం:**

గ్రామంలోని పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు తరలించే ప్రైవేట్ విద్యాసంస్థల వాహనాలను కొట్టాల గ్రామంలోకి రాకుండా పూర్తి స్థాయిలో నిషేధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు వీలుగా, ప్రతిరోజు సాయంత్రం 4:00 గంటల తర్వాత గ్రామంలో ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ట్యూషన్ చెప్పించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ మేరకు తీసుకున్న ఏకగ్రీవ



తీర్మాన పత్రంపై కొట్టాల గ్రామ సర్పంచ్ కె. లింగయ్యతో పాటు, గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో సంతకాలు చేసి మద్దతు తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ నియమాలను పాటించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని ఈ సందర్భంగా పాలకవర్గం కోరింది. ఈ నిర్ణయానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతూ తీర్మాన పత్రం పై సంతకాలు చేశారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు సకాలంలో అందేలా చూడాలి

**వ్యవసాయ శాఖ, పిఎసిఎస్ సంస్థలు సమన్వయంతో పని చేయాలి**

**కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు: సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మిర్యాలగూడ, జూన్ 11,( ప్రజాజ్యోతి ): వ్యవసాయ శాఖ అధికారులు, పిఎసిఎస్ సంస్థలు సమన్వయంతో పనిచేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు,



ఎరువులు సకాలంలో అందేలా చూడాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ, పిఎసిఎస్ అధికారులు, సిబ్బంది తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. రానున్న ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా, డి ఏ పి, ఇతర ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. సాగు విస్తీర్ణం, పంటల ఎంపిక,విత్తనాలు మరియు ఎరువుల అవసరాలపై అధికారులు ఎమ్మెల్యేకు వివరాలు అందించారు. సకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. యూరియా యాప్ ఉదయం ఆరు గంటలకు మరియు సాయంత్రం 6 గంటలకు ఓపెన్ అయ్యేలా జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. యూరియా యాప్ ను మండలాల వారీగా విభజించి నిర్వహించే విధానం అమలు చేయాలని తద్వారా రైతులకు సేవలు సౌకర్యవంతంగా అందుతాయని ఈ అంశానికి సంబంధించి మంత్రుల దృష్టికి తాను తీసుకు వెళ్తానని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి మచ్చ రానీయకుండా అధికారులు విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి కె. జగదీష్ రెడ్డి , వివిధ మండల వ్యవసాయ శాఖ, పిఎసిఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల హక్కులు కాపాడడం అందరి బాధ్యత

మోత్కూరు, జూన్ 11 (ప్రజా జ్యోతి): బాల్యం పిల్లల హక్కు అని... బాలల హక్కులు కాపాడడం మన అందరి బాధ్యత అని ఎంపీడీవో డి.బాలాజీ నాయక్ అన్నారు. ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవంను



పురస్కరించుకొని జస్ట్ రైట్స్ వారి సౌజన్యంతో "స్కోప్"స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్ యందు ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా బాలాజీ నాయక్ హాజరై మాట్లాడుతూ బాల కార్మికుల నిర్మూలన, అక్రమ రవాణా, డ్రగ్స్ నివారణ, బాల్య వివాహాల నిర్మూలన, డ్రాప్ అవుట్ తదితర విషయాలను వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ కునగళ్ల మల్లేశం, రిటైర్డ్ టీచర్ అవిలిమల్లు, అంగన్వాడి సూపర్వైజర్ సిహెచ్. జ్యోతి, బీసీ సంఘం ప్రతినిధి కలిమెల నర్సయ్య, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న, ఉపాధ్యాయులు రాంబాబు, బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్, డాక్టర్ ఎల్. రఘువర్ధన్, నర్సింగరావు, స్కోప్ సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య, ప్రతినిధి కే. అశ్విని, స్థానిక అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సిరికొండలో పెట్రోల్ ట్యాంకర్‌ను ఢీకొన్న బైకు ఇద్దరికి తీవ్ర గాయాలు

**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 11**

సిరికొండ మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిరికొండ వైపు నుండి కామారెడ్డి వైపు వెళు_న్న పెట్రోల్ ట్యాంకర్ (టీఎస్ 16 యుబి0943) గడుకోల్ వైపు నుంచి సిరికొండ కు వస్తున్న బైక్ (టిఎస్ 16 ఈ ఎన్ 3245) నంబర్ గల బైకు ట్యాంకర్ ను బలంగా ఢీకొంది ఈ ప్రమాదంలో మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన అయినాల అశోక్ (40), ఎనుగంటి సాయిలు(55)





ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అంబులెన్స్ కు సమాచారం అందించగా క్షతగ్రాత్రులను హుటాహుటిన కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

● జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 11. (ప్రజాజ్యోతి)**

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం (వరల్డ్ డే అగనిస్ట్ చిల్డు లేబర్) సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, చేతుల మీదుగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి ఆటంకమని, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ మరియు మంచి భవిష్యత్తు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు.ప్రతి సంవత్సరం జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణ మరియు వారికి నాణ్యమైన



విద్య అందించాల్సిన అవసరంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.పిల్లలు దేశ భవిష్యత్తుకు పునాదులు. వారిని పనుల్లో నిమగ్నం చేయడం వల్ల వారి శారీరక, మానసిక మరియు విద్యా అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగుతుంది. అందువల్ల 14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ విధమైన పనుల్లోనూ నియమించరాదని ప్రభుత్వం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధిత శాఖలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, బాల కార్మికులను గుర్తించి వారికి విద్యా అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కూడా బాల కార్మికులను పనుల్లో పెట్టుకోకుండా, అలాంటి ఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. "బాల్యం చదువుకోడానికి -- పని చేయడానికి కాదు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని బాలల హక్కుల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గిరిజ, సీఎస్ఎం మమత, సంధ్యారాణి, విశ్వజ్యోతి తదితరులు పాల్గొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం -- ప్రతి చిన్నారికి విద్య, రక్షణ మరియు సంతోషకరమైన బాల్యం అందిద్దాం.

## గూడెం గ్రామంలో ఘనంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

● ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: అధికారులు ● గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం: సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ ● సర్పంచ్ యాదగిరి గౌడ్ స్పెషల్ ఆఫీసర్ ఏంపిఓ త్రివేద్

**కామారెడ్డి రూరల్ జూన్ 1 1 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో మంగళ వారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేయడం, గ్రామాభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.గ్రామసభలో గ్రామ ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు, విద్యా మరియు వైద్య సేవల మెరుగుదల తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను నమోదు చేసి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఆధారంగా చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. గ్రామ ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకుని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడానికి ఈ కార్యక్రమం మంచి వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేలా కృషి చేయాలని అధికారులకు,



ప్రజాప్రతినిధులకు సూచించారు.స్పెషల్ ఆఫీసర్, ఎంపీఓ త్రివేద్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి వాటి అమలుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగీత గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామంలో జరుగుతున్న పనుల పురోగతిని తెలియజేస్తూ, ప్రజల సూచనలను స్వీకరించి అభివృద్ధి ప్రణాళికలో పొందుపరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, ఏఎన్ఎంలు, పోలీసు శాఖ అధికారులు, విద్యుత్ శాఖ లైన్‌మెన్ రమేష్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, యువతులు, రైతులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామసభలో విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశుద్ధ్యం, మహిళా సంక్షేమం, పోషకాహారం, పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ సేవలు, తాగునీటి సౌకర్యాలు, పేదల సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అందిస్తున్న సేవలను వివరించి ప్రజల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం లభించే అవకాశం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గూడెం గ్రామంలో వడ్ల కొనుగోళ్లు పూర్తి

● రైతులకు ఊరట కలిగించిన కొనుగోలు ప్రక్రియ ముగింపు

**కామారెడ్డి, రూరల్ జూన్ 11 (ప్రజాజ్యోతి):**

కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్ల కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. గ్రామ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ద్వారా సేకరించి కొనుగోళ్లను ముగించారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగడంతో రైతులు






హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం వల్ల రైతులకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిబంధనల మేరకు కొనుగోలు చేసి ప్రక్రియను విజయవంతంగా ముగించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీ గంగారెడ్డి, గ్రామ ప్రజలు, రైతులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యాన్ని విక్రయించిన రైతులు ప్రభుత్వానికి, కొనుగోలు కేంద్ర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో వడ్ల కొనుగోళ్లు పూర్తికావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

## క్యాసంపల్లి తండా సాదాబైనామా భూములకు త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలి

● 40 ఏళ్లుగా సాగులో ఉన్న భూముల పత్రాల

● పరిశీలనకు గ్రామానికి వచ్చిన ఎమ్మార్వో హేమబిందు

● ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని

● భూములపై పూర్తి హక్కులు కల్పించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**కామారెడ్డి, రూరల్ జూన్ 11 (ప్రజాజ్యోతి):**

కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి తండా గ్రామంలో గత నాలుగు దశాబ్దాలుగా గ్రామ ప్రజలు సాగు చేసుకుంటూ వస్తున్న భూములకు సంబంధించిన సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం గురువారం నిర్వహించబడింది. 2020 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాదాబైనామా క్రమబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా గ్రామ ప్రజలు తమ భూములకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్నారు. అయితే ఇప్పటివరకు పూర్తి స్థాయి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కామారెడ్డి ఎమ్మార్వో హేమబిందు క్యాసంపల్లి తండా గ్రామాన్ని సందర్శించి, గ్రామస్తులు సమర్పించిన ధృవపత్రాలు, సాగు ఆధారాలు, పాత రికార్డులు మరియు ఇతర సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను పరిశీలిస్తూ భూముల యాజమాన్యానికి సంబంధించిన ఆధారాలను నమోదు చేశారు. గ్రామ ప్రజలు కూడా తమ వద్ద ఉన్న పాత పత్రాలను అధికారులకు అందజేసి భూములపై తమ హక్కులను వివరించారు. గ్రామస్తులు మాట్లాడుతూ, తమ కుటుంబాలు 40 సంవత్సరాలకు పైగా ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. తరతరాలుగా వ్యవసాయం చేస్తున్నప్పటికీ పూర్తి స్థాయి హక్కు పత్రాలు లేకపోవడం వల్ల బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాల అమలు, భూ సంబంధిత ఇతర వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. 2020లో సాదాబైనామా కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రక్రియ ఆలస్యమవుతుండటంతో రైతులు నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామంలోని అనేక కుటుంబాలు దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములకు సంబంధించిన సమస్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉందన్నారు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను గుర్తించి సాదాబైనామా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన రైతులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేయాలని కోరారు. భూములపై పూర్తి హక్కులు కల్పిస్తే రైతులకు భరోసా కలుగుతుందని అన్నారు. ఎమ్మార్వో హేమబిందు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు సమర్పించిన పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. అర్హత కలిగిన దరఖాస్తుల విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఇప్పటికే పత్రాల పరిశీలన పూర్తయినందున ఇక ఆలస్యం చేయకుండా సాదాబైనామా భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములకు చట్టబద్ధమైన హక్కులు కల్పిస్తే తమ కుటుంబాలకు భద్రతతో పాటు వ్యవసాయాభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హేమబిందు, గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, జీపీఓ బలరాం గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగరాణి, గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతులు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరారు. క్యాసంపల్లి తండాలో నిర్వహించిన ఈ పరిశీలన కార్యక్రమం సాదాబైనామా భూముల సమస్య పరిష్కారానికి కీలక ముందడుగుగా నిలుస్తుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.



## బిఆర్ఎస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 11. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కామారెడ్డి,పంచముఖి హనుమాన్ ఆలయ,మాజీ చైర్మన్ గైని శ్రీనివాస్ గౌడ్ బి ఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత,మరియు కామారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ లో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కవిత, మాట్లాడుతు.. టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగను ప్రతి గ్రామాన, మండలాల, జిల్లాల్లో జెండా గద్దెలు నిర్మించి జెండావిష్కరణ చేయాలని. కవిత గైని శ్రీనివాస్ గౌడ్ కు ఆదేశించారు. టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కామారెడ్డి నియోజకవర్గంలో కృషి చేయాలని కవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు రంగు నవీన చారి, సదాశివనగర్ మండల టిఆర్ఎస్ నాయకులు సాయ గౌడ్, సతీష్, సాయి కుమార్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మానవత్వానికి నిదర్శనం కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు: సీతాలే రమేష్

**బాన్సువాడ ఆర్సి, జూన్ 11 (ప్రజా జ్యోతి)**

సమాజంలో మానవత్వం ఇంకా సజీవంగా ఉందని నిరూపించే ఘటన బాన్సువాడలో చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులతో తన కుమార్తె వివాహం నిర్వహించలేకపోతున్నానని షేక్ మౌలానా, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా. సీతాలే రమేష్‌ను కలిసి సహాయం కోరారు. ఈ విషయాన్ని తెలుసుకున్న డా. సీతాలే రమేష్ స్పందిస్తూ, "మతం మనుషులను వేరు చేయదు.. మనసులు కలిపితే అదే మానవత్వం" అని పేర్కొన్నారు. అనంతరం హిందూ సోదరులు డా. సీతాలే రమేష్, పంచారెడ్డి అనిల్, మర్కెల్లి సంతోష్ పటేల్, సూదం నవీన్, సత్యనారాయణ సార్, శ్రావణ్ , శ్రీనివాస్ (హెగ్డోలి) తదితరులు కలిసి ఒక క్వింటాల్ బియ్యం మరియు రూ.2,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డా. సీతాలే రమేష్ మాట్లాడుతూ,



అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ చిన్న సహాయం ఒక కుటుంబానికి అండగా నిలవడమే కాకుండా, సమాజంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం మరియు పరస్పర గౌరవానికి నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి సహాయం చేయడం నిజమైన భారతీయ సంస్కృతికి ప్రతీక అని కొనియాడారు.

## తెయూలో పోస్టర్ ఆవిష్కరణ




**నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి:**

తెలంగాణ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న '»Ek Ped Maa Ke Naam -- Sowing to Growing 2026 పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం వీసీ ఆచార్య యాదగిరిరావు ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణలో యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త అపర్ణ, ప్రోగ్రాం ఆఫీసర్లు స్వామి, శ్రీనివాస్ ఉన్నారు.

## తల్లి ముగ్గురు పిల్లలు మిస్సింగ్ కేసు నమోదు

**కామారెడ్డి టౌన్ జూన్ 11 (ప్రజా జ్యోతి)**

యాడారం భాను ప్రకాష్ అను అతను కామారెడ్డి పోలీస్ స్టేషన్ కు గురువారం తన భార్య ముగ్గురు పిల్లలు మిస్ అయ్యారని ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే బాధితుడి తన భార్య లయ అలియాస్ శ్యామల (31) కూతురు బిందు (17)మరొక కూతురు దివీజా (08) కొడుకు శివ (13 ) బుధవారం కామారెడ్డి పట్టణంలో షాపింగ్ నిమిత్తం వచ్చి మధ్యాహ్నం సమయంలో 12 గంటలకు తన బావమరిది వాళ్ళ ఇంటికి వెళ్లి లంచ్ చేసిన తర్వాత సాయంత్రం నాలుగు గంటలకు ఇంటికి వెళుతున్నామని చెప్పి ఆటో లో వెళ్లడం జరిగినది. రాత్రి 8 గంటల వరకు బస్సు కు ఇంటికి వస్తా అని చెప్పినది కానీ ఇంటికి వెళ్లలేదు తన భార్య మరియు ముగ్గురు పిల్లలు మిస్ అయ్యారు. అని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. అని పోలీసు సిబ్బంది తెలిపారు.



## డిచ్‌పల్లి డిగ్రీ కళాశాలలో చేరండి

**నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి:**

డిచ్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్నదని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాంమోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆయన సూచించారు. బి.ఏ., బి.కాం., బి.ఎస్సి. కోర్సులలో ప్రవేశాల కోసం విద్యార్థులు దోస్త్ (Degree Online Services Telangana) వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ నెల 16 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

# సాంకేతికతతోనే మానవ సంక్షేమం



నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
అంతర్జాతీయ నిపుణులతో ముఖాముఖి ద్వారా విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను సులువుగా అందుకోవచ్చని బీవీఆర్ఐటీ ప్రిన్సిపాల్ డా.సంజయ్ దూబే పేర్కొన్నారు. కళాశాలలో జరుగుతున్న అంతర్జాతీయ వామ్-2026 సదస్సు రెండో రోజు కార్యక్రమాలు గురువారం విజయవంతంగా జరిగాయి. సదస్సు జనరల్ చైర్ డా సంజీవరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. సదస్సులో భాగంగా అమెరికా, కెనడా నిపుణులు ప్రొఫెసర్ ఫిల్ వెనిజియా, డా.సుధాకర్ కె.రావు మానవ సంక్షేమానికి సాంకేతికతపై ప్రసంగించారు. పాఠశాల విద్యార్థులకు అంతరిక్ష సాంకేతికతపై అవగాహన కల్పించారు. ధ్రువ స్పేస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపగ్రహాల ప్రత్యక్ష ట్రాకింగ్ విద్యార్థులను ఆకట్టుకుంది. అనంతరం ప్రతిభ చాటిన వారికి పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ డా.లక్ష్మీప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

● అటవీ క్షేత్రాధికారిని దివ్య ● అర్బన్ పార్క్‌లో వనదర్శిని



నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని నర్సాపూర్ అటవీ క్షేత్రాధికారి దివ్య పిలుపునిచ్చారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం స్థానిక అటవీ అర్బన్ పార్క్‌లో వనదర్శిని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్లాస్టిక్ మహమ్మారి వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టాలను వివరిస్తూ, ప్లాస్టిక్ నివారణకు నడుం బిగించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు సిద్ధిరామ్ సింగ్, సెక్షన్ అధికారులు సాయిరాం, రాజమణి, శ్రీధర్, బీట్ అధికారులు, డిగ్రీ కళాశాల అధ్యాపకుడు సురేష్, కుంపు మాస్టర్ స్వామి, అర్బన్ పార్క్ సిబ్బంది మరియు బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 72 పక్షి జాతుల నిలయం.. నర్సాపూర్ వనం

● డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో 'వన దర్శిని'



నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
పచ్చని ఒడిలో.. పక్షుల గూడుగా మారిన నర్సాపూర్ వనాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అటవీ క్షేత్రాధికారి దివ్య పేర్కొన్నారు. పెద్ద చింతకుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అటవీ శాఖ సంయుక్తంగా గురువారం 'వన దర్శిని' కార్యక్రమాన్ని నిర్వహించాయి. కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, ఎన్ఎస్ఎస్ అధికారి ప్రోగ్రాం అధికారి సురేష్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు అటవీ ప్రాంతాన్ని సందర్శించి జీవవైవిధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ.. సుమారు 5వేల ఎకరాల ఈ అడవిలో విద్యార్థులు 72 రకాల పక్షి జాతులను గుర్తించారని, ఈ పరిశోధనకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించిందని తెలిపారు. 'మన చేతుల్లోనే వన సంరక్షణ' ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి, అడవుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులతో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారులు సాయిరాం, రాజమణి, శ్రీధర్, అధ్యాపకులు ప్రభాకర్, అటవీ, అర్బన్ పార్క్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### బక్రిచెప్యాల శాలివాహన
# కుమ్మరి సంఘం అధ్యక్షునిగా నెల్లుట్ల విజయ్



సిద్దిపేట అర్బన్, జూన్11(ప్రజాజ్యోతి):-
సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల గ్రామ శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షునిగా నెల్లుట్ల విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షునిగా అన్నారం యాదగిరి, అన్నారం నరసింహులు, ఉపాధ్యక్షులుగా అన్నారం బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా అన్నారం మహేష్, కోశాధికారిగా అన్నారం స్వామి, సలహాదారులుగా అన్నారం వెంకటయ్య, వర్కోలు శంకర్, వర్కోలు అశోక్, అన్నారం యాదగిరి, లక్ష్మయ్య, బాలయ్య, అన్నారం శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా నియమించినందుకు అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపించి సంఘానికి మంచి పేరు తీసుకురావడానికి అన్ని విధాల కృషిచేస్తానని అన్నారు.

### కొమురవెల్లి దేవాలయంలో
# జాతర ఏర్పాట్లపై అధికారుల సమీక్ష


● నూతన క్యూ కాంప్లెక్స్‌లో స్టీల్ క్యూ లైన్ల ఏర్పాటుకు సూచనలు



కొమురవెల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి):-
కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మాణం చేసిన క్యూ కాంప్లెక్స్‌లో భక్తుల సౌకర్యార్థం స్టీల్ క్యూ లైన్ల ఏర్పాటుకు సంబంధించిన పనులను దేవాలయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేమూరి శ్రీనివాస్ శర్మ, దేవాలయ కార్యనిర్వహణాధికారి కట్ట సుధాకర్ రెడ్డి కలిసి క్యూ కాంప్లెక్స్‌ను సందర్శించి అక్కడ చేపట్టాల్సిన పనులపై సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సక్రమమైన క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. అలాగే రాబోయే జాతర దృష్ట్యా చేపట్టాల్సిన ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఇంజనీరింగ్ సిబ్బంది మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రజాస్వామ్యాన్ని కాపాడేది బీజేపీ: రామచంద్రరావు

కొండపాక, జూన్ 11:( ప్రజా జ్యోతి):-
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు దుష్ప్రచారం మానుకోవాలని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు అన్నారు. సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల పరిధిలోని మాత్‌పల్లి ప్రైవేట్ రిసార్ట్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాల ప్రక్షాళన కొత్త విషయం కాదని, చనిపోయినవారి పేర్లు, నకిలీ ఓట్లు, ఒకే వ్యక్తికి పలుచోట్ల ఉన్న నమోదులను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే చర్య అని పేర్కొన్నారు. అర్హులైన భారతీయ పౌరుల ఓటు హక్కులకు ఎలాంటి నష్టం ఉండదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోహింగ్యాలు ఓటర్లుగా నమోదు కావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ఉన్నాయని పేర్కొంటూ, అక్రమ నమోదులను అడ్డుకోవడమే ఈ ప్రక్రియ లక్ష్యమని తెలిపారు. ఆస్తులు, భూములు, సంక్షేమ పథకాలకు ఓటరు జాబితా సవరణలకు ఎలాంటి సంబంధం లేదని, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని ప్రతిపక్షాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎం. రఘునందన్ రావు, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# "భూమి లేని పాపం.. కౌలు చేసిన నేరం.. శిక్ష మాత్రం ఉరి"...

● "పండించేది వాడు.. పరిహారం మింగేది వీడు - కౌలు వ్యవస్థలో కుళ్లిపోయిన న్యాయం"
● "కౌలు రైతు పుట్టుక అప్పులో.. చావు ఉరిలో.. మధ్యలో పథకాల ఎండమావి"
● "అన్నం పెట్టే దేవుడికి గుర్తింపు లేదు.. దండుకునే దయ్యాలకు పట్టాభిషేకం
● కౌలు రైతు కథ"








అల్లాదుర్గం జూన్ 11 (ప్రజాజ్యోతి)
తెలంగాణ వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలుస్తున్న కౌలు రైతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. క్షేత్రస్థాయిలో రెక్కలు ముక్కలు చేసుకుని సాగు చేస్తున్నది వీరే అయినా, ప్రభుత్వ పథకాలు, మద్దతు వ్యవస్థలు మాత్రం కేవలం పట్టాదారులకే పరిమితం కావడంతో దారుణమైన ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కౌలు రైతులున్నట్లు అంచనా. రాష్ట్ర వ్యవసాయ విస్తీర్ణంలో 40% పైగా వీరే సాగు చేస్తున్నారు. అయినా వీరికి అధికారికంగా 'రైతు' అనే గుర్తింపే లేదు. యాప్‌లో భూమి యజమాని పేరు ఉంటుంది కానీ, చెమట చిందించి పంట పండించే కౌలు రైతు పేరు ఉండదు. వానలు పడక పంట ఎండిపోతే నష్టపరిహారం ఆ పట్టాదారు ఖాతాలో పడుతుంది. నేను మాత్రం చేసిన అప్పులకు వడ్డీ కడుతూ రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, పంటల బీమా, యూరియా సబ్సిడీ, ఉచిత విద్యుత్.. ఇలా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం లబ్ధి పట్టాదారులకే చేరుతోంది. కౌలు రైతు మాత్రం అన్నింటికీ దూరంగా ఉంటున్నాడు."బ్యాంకులు పట్టా లేకుండా రుణం ఇవ్వవు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర 24% నుంచి 36% వడ్డీకి అప్పు తెచ్చి పెట్టుబడి పెడుతున్నాం. పంట చేతికి వచ్చేసరికి గిట్టుబాటు ధర ఉండదు. తెగుళ్లు, వర్షాభావంతో పంట నష్టపోతే పరిహారం దక్కదు. చివరికి అప్పులపాలై ఆత్మహత్యే శరణ్యం అనిపిస్తోంది". పంట చేతికొచ్చిన తర్వాత కూడా కౌలు రైతుకు కష్టాలు తప్పవు. మార్కెట్ యార్డులో, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంట అమ్మాలంటే భూమి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కావాలి. కౌలు రైతుల ప్రధాన డిమాండ్ ఒక్కటే - 'కౌలు రైతు గుర్తింపు కార్డు'. "మాకు పట్టాదారుల హక్కులు వద్దు. భూమి మీద హక్కు అడగడం లేదు. మేము సాగు చేస్తున్నామని ప్రభుత్వం గుర్తిస్తే చాలు. ఆ ఒక్క కార్డు ఉంటే బ్యాంకు రుణం వస్తుంది, పంట బీమా వర్తిస్తుంది, కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవచ్చు, నష్టపరిహారం నేరుగా మా ఖాతాలో పడుతుంది" అని 2023లో కౌలు రైతుల గుర్తింపు కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేసి సర్వేచేయించింది. రాష్ట్రవ్యాప్తంగా 14.8 లక్షల మంది కౌలు రైతులు ఉన్నట్లు తేలింది. కానీ రెండేళ్లు గడిచినా ఆ సర్వే నివేదిక అటకెక్కింది. గుర్తింపు కార్డులు ఇవ్వలేదు. "కమిటీలు వేయడం, సర్వేలు చేయడం వరకే. అమలుకు వచ్చేసరికి భూ యజమానుల ఒత్తిడికి తలొగ్గుతున్నారు. కౌలు రైతుకు గుర్తింపు ఇస్తే భవిష్యత్తులో భూమిపై హక్కు అడుగుతారని పట్టాదారులు భయపడుతున్నారు. ఆ భయంతోనే ప్రభుత్వం వెనకడుగు వేస్తోంది". ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలో కూడా 'పంట సాగుదారు హక్కుల చట్టం' తీసుకురావాలి. 11 నెలలకు మించకుండా కౌలు ఒప్పందం చేసుకునేలా, ఎటువంటి భూ హక్కులు సంక్రమించకుండా చట్టబద్ధత కల్పించాలి. భూమి యజమాని, కౌలు రైతు ఇద్దరి ఆధార్‌తో లింక్ చేసి 'ధరణి' పోర్టల్‌లో కౌలు ఎంట్రీ ఆప్షన్ ఇవ్వాలి. దీనివల్ల పథకాలు నేరుగా కౌలు రైతుకు చేరతాయి. గుర్తింపు కార్డు ఉన్న కౌలు రైతులకు పంట రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలని బ్యాంకులను ఆదేశించాలి. "రాష్ట్రంలో పట్టాదారుల్లో 60% మంది వృద్ధులు లేదా ఉద్యోగాలు, వ్యాపారాల కోసం పట్టణాలకు వలస వెళ్లినవారు. వారి భూముల్ని కౌలుకు తీసుకుని సాగు చేసేది కౌలు రైతులే. వీరిని ఆదుకోకపోతే రేపు తిండి గింజల కోసం ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తుంది. కౌలు రైతు బతికితేనే వ్యవసాయం బతుకుతుంది". ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి, అన్ని పథకాలు వర్తింపజేస్తేనే తెలంగాణ వ్యవసాయం సస్యశ్యామలం అవుతుందని రైతు సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.

### కొమురవెల్లిలో తెలంగాణ
# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలకు పిలుపు

● ఉపాధి హామీ కూలీల హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలని తాడూర్ రవీందర్



కొమురవెల్లి, జూన్ 11: (ప్రజా జ్యోతి):-
మండల కేంద్రంలోని పద్మశ్రీ గార్డెన్‌లో నిర్వహించనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూర్ రవీందర్ పిలుపునిచ్చారు. మండలంలోని అయినాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మార్పులు తీసుకొస్తోందని విమర్శించారు. కొత్తగా తీసుకొచ్చిన వి.బి.జి రామ్‌జీ చట్టం ద్వారా కార్మికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, పని ప్రదేశాల్లో రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేసి పాత విధానంలోనే పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని ఉపాధి హామీ కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 30 నెలలు గడిచినా ఇప్పటివరకు అమలు కాలేదని ఆరోపించారు. అలాగే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా మాజీ డైరెక్టర్ తేలు ఇస్తారి, దండు ఎల్లయ్య, మొగుళ్ల మల్లయ్య, బి.పోచయ్య, కనకవ్వ, దండు శంకరవ్వ, కొంతం పోసవ్వ తదితరులు పాల్గొన్నారు.

### వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల
# నివారణపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● ఎంపీడీవో అఫ్జలుదిన్

దౌల్తాబాద్, జూన్ 11: (ప్రజాజ్యోతి)
వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో అఫ్జలుదిన్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, విరేచనాలు వంటి వ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కూలర్లు, నీటి ట్యాంకులు, పూల కుండీలు తదితర ప్రాంతాలను తరచూ శుభ్రపరచాలని సూచించారు.



దోమల నివారణ కోసం దోమతెరలు, దోమల నివారణ మందులు ఉపయోగించాలని తెలిపారు. తాగునీటిని తప్పనిసరిగా మరిగించి లేదా శుద్ధి చేసి వినియోగించాలని, ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీవో సూచించారు. ప్రజల సహకారంతోనే వర్షాకాల వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు.

# ఉపాధి హామీ కూలీల బతుకు భరోసా

● జాతీయ ఉపాధి హామీ పథకం. ●గ్రామీణ పేదల జీవితాల్లో వెలుగులు



కొండపాక, జూన్ 11: (ప్రజా జ్యోతి):-
గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్న ఈ పరిస్థితుల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) వేలాది పేద కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తోంది. వ్యవసాయ పనులు లేని కాలంలో కూలీలకు కనీస ఉపాధిని కల్పిస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను అందిస్తోంది. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి నిర్దిష్ట రోజుల పాటు ఉపాధి కల్పించే అవకాశం ప్రభుత్వం కల్పిస్తోంది. గ్రామాల్లో చెరువుల పూడికతీత, కాలువల మరమ్మతులు, మొక్కల పెంపకం, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి ప్రజోపయోగ పనుల్లో కూలీలు పాల్గొంటున్నారు. దీంతో ఒకవైపు గ్రామాభివృద్ధి జరుగుతుండగా, మరోవైపు పేద కుటుంబాల జీవనోపాధి మెరుగుపడుతోంది. వ్యవసాయ పనులు లేని వేసవి కాలంలో ఉపాధి హామీ పనులే తమకు ప్రధాన ఆదాయ వనరుగా మారాయని కూలీలు చెబుతున్నారు. రోజువారీ కూలి నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరిగిందని అభిప్రాయపడుతున్నారు. కుటుంబ అవసరాలు తీర్చుకోవడం, పిల్లల చదువులు కొనసాగించడం, వైద్య ఖర్చులు భరించడం వంటి అవసరాలకు ఈ పథకం ద్వారా వచ్చే ఆదాయం ఉపయోగపడుతోందని వారు పేర్కొంటున్నారు. అయితే, కొన్నిచోట్ల హాజరు నమోదు, సాంకేతిక సమస్యలు, కూలి చెల్లింపుల్లో జాప్యం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి, పనులు నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామీణ పేదల జీవితాల్లో ఆశాకిరణంగా నిలిచిన జాతీయ ఉపాధి హామీ పథకం, కేవలం ఉపాధి కల్పించే కార్యక్రమం మాత్రమే కాకుండా లి"పేద కుటుంబాల బతుకు భరోసా"లిగా మారింది. ప్రభుత్వం ఈ పథకానికి మరింత నిధులు కేటాయించి, పనిదినాలను పెంచితే గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మరింత మేలు చేకూరే అవకాశం ఉంది.

# వ్యక్తికి కఠిన కారాగార శిక్ష

చిన్నకోడూరు, జూన్11,(ప్రజాజ్యోతి):- వివాహితపై అత్యాచార యత్నానికి పాల్పడిన కేసులో నిందితుడికి సిద్దిపేట కోర్టు కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధించినట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. మండల పరిధి అనంతసాగర్ గ్రామానికి చెందిన బాధితురాలి ఇంట్లోకి గత 2020 అక్టోబర్ 9న అదే గ్రామానికి చెందిన మెడుధుల బాలరాజు అక్రమంగా ప్రవేశించి ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు పరారయ్యాడు. అనంతరం బాధితురాలు చిన్నకోడూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ సాయికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసుపై పూర్తి స్థాయి విచారణ జరిపిన అనంతరం సిద్దిపేట ఒకటవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వై. జయప్రసాద్ గురువారం తీర్పు వెల్లడించారు. నిందితుడు మెడుధుల బాలరాజుకు ఐపీసీ సెక్షన్ 354(బీ)(ఎ)(ఐఐ) కింద ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా, ఐపీసీ సెక్షన్ 451 కింద ఆరు నెలల కఠిన కారాగార శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. అదే విధంగా ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. ఆత్మారాములు వాదనలు వినిపించగా, కేసు దర్యాప్తు చేసిన అప్పటి ఎస్ఐ సాయి కుమార్, ప్రస్తుత ఎస్ఐ చంద్రమోహన్, సీఐ సీహెచ్. విద్యాసాగర్, కోర్టు కానిస్టేబుల్ ఎస్. రవి, కోర్టు లైజనింగ్ అధికారి డి. శ్రీనివాస్ రెడ్డిలను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించినట్లు ఎస్ఐ తెలిపారు.

# వరిలో వెద సాగుతో లాభాలు

● భూసారని కాపాడుకోవడానికి జిలుగు జనుము వాడండి ● రైతు విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ పల్లవి





దుబ్బాక, జూన్ 11(ప్రజా జ్యోతి):
రైతులు వరి సాగులో వెద సాగు పద్ధతి పాటించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్, శాస్త్రవేత్త డా. సి.హెచ్. పల్లవి తెలిపారు. గురువారం నాడు దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ లో వరిలో వెదసాగు, సమతుల్య ఎరువుల యాజమాన్యంపై రైతులతో దుబ్బాక మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శనితో చర్చా గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వెద సాగు పద్ధతి ద్వారా వ్యవసాయంలో కూలీల కొరత, సాగు ఖర్చులు తగ్గి లాభసాటిగా సాగుతుందన్నారు. సాంప్రదాయ నారు నాటే పద్ధతికి భిన్నంగా, వరిలో వెదసాగు పద్ధతిలో ముందుగా మొలకెత్తించిన విత్తనాలను బురదగా తయారుచేసిన పొలంలో నేరుగా డ్రమ్ సీడర్ ద్వారా విత్తుకోవాలని, ఈ విధానం ద్వారా నారు పెంపకం, నారు పీకడం, నాట్లు వేయడం వంటి పనులు అవసరం ఉండవన్నారు. వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించడంతో పాటు నేల సారాన్ని దీర్ఘకాలం రక్షించడానికి సమతుల్య ఎరువుల వినియోగం అత్యంత అవసరమని తెలిపారు. రైతులు సాధారణంగా నత్రజని (యూరియా) ఎరువులను అధికంగా వినియోగిస్తూ, భాస్వరం, పొటాష్, సూక్ష్మ పోషకాలను తక్కువగా వాడటం వల్ల నేలలో పోషకాల అసమతుల్యత ఏర్పడి పంటల దిగుబడులు తగ్గే అవకాశం ఉందని, పంటలకు అవసరమైన పోషకాలను సరైన మోతాదులో అందించడానికి ముందుగా రైతులు నేల పరీక్ష చేయించుకోవాలన్నారు. భూసారాన్ని కాపాడుకోవడానికి పచ్చిరొట్ట ఎరువులైన జిలుగు, జనుము, పిల్లిపెసర, పెసరను వేసుకోవడం ద్వారా ఎరువుల ఖర్చును తగ్గించుకోవచ్చునని తెలిపారు. అలాగే సేంద్రియ ఎరువులు, పశువుల ఎరువు, కంపోస్ట్, పచ్చి ఎరువులు వంటి సేంద్రియ వనరులను రసాయన ఎరువులతో సమన్వయంగా వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, రైతులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను తీర్చడమే లక్ష్యం

- గ్రామ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు
- గ్రామ ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 11 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గత రెండు నెలలుగా మిషన్ భగీరథ నీళ్ల రాకపోవడంతో ప్రజల ఇబ్బందులను గమనించిన గ్రామ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చుటకు బుధవారం రోజు నూతన బోరు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అంచలంచెలుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రథమ లక్ష్యమని గ్రామ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తాగునీటి సమస్యను పరిష్కరించడానికి కొత్తగా బోరు వేయించడం చాలా మంచి విషయమని గ్రామస్తుల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్, గ్రామ వార్డు సభ్యులు కర్ర రాములు, పెంటల చెన్నయ్య,జంబుల రాఘవేందర్,జోగు కృష్ణయ్య,ఎడ్ల చెన్నయ్య, దారమోని చిన్న చెన్నయ్య,జోగు శ్రీనయ్య, పెంటల విజయ్,శేఖర్ గ్రామ ప్రజలు,యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గుర్తింపు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ప్రైవేట్ స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు నిలిపివేయాలి
- ఎంఈఓకు వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**మొయినాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** మొయినాబాద్ మండలంలో గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ–2009) నిబంధనలను అన్ని విద్యాసంస్థలు తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. గుర్తింపు లేకుండా పాఠశాలలను నిర్వహించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశముందని చరణ్ గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కొంతమంది యాజమాన్యాలు విద్యాసంస్థలను నిర్వహించడం సరైన విధానం కాదని అన్నారు. సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన ఆరోపించారు. పాఠశాలలలోనే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను బలవంతం చేయడం అనైతికమని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మార్కెట్‌లో తమకు నచ్చిన చోట కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ ఉండాలని పేర్కొన్నారు. విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక హక్కుగా చూడాలని, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వికాస్, నవీన్, అభి తదితరులు పాల్గొన్నారు.

## చకలిగూడలో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు ప్రారంభం

- ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలే బీజేపీ లక్ష్యం
- రోడ్డు నిర్మాణంతో స్థానికుల రాకపోకలకు ఊరట



**మొయినాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** మొయినాబాద్ మండల పరిధిలోని చకలిగూడ గ్రామంలో ఎంపీ స్థానిక ప్రాంత అభివృద్ధి నిధులు (ఎంపీ లాడ్స్) ద్వారా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ప్రారంభించారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో నిర్మించిన ఈ రోడ్డు స్థానికులకు ఎంతో ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఎంపీ లాడ్స్ నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి, బురద కారణంగా ఎదురయ్యే ఇబ్బందులు ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో పూర్తిగా తొలగిపోతాయని చెప్పారు. స్థానిక గ్రామస్తులు సైతం ఈ అభివృద్ధి కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా రహదారి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణంతో ప్రయాణం సులభతరమైందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు కంచర్ల ప్రకాష్, కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గొడుగు యాదయ్య, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు సంవెల్లి ప్రభాకర్ రెడ్డి, కావలి శ్రీశైలం యాదవ్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు మోరా నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రవీణ్ కుమార్, సుధాకర్ గౌడ్, జి. శ్రీకాంత్, వై. శ్రీకాంత్, జె. మహేందర్, మంగలి నవీన్ కుమార్, అనుమోని లావణ్య మల్లేష్, బీజేపీ సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహిపాల్, పి. వెంకటేష్ ముదిరాజ్, మల్లేష్, నరేష్, మహేందర్ ముదిరాజ్, మండల జనరల్ సెక్రటరీ రవీందర్ యాదవ్‌తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచుల హక్కుల సాధనకై చైతన్య సదస్సును విజయవంతం చేయాలి

- టిపిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 11 :** ఇటీవల గ్రామ ప్రజల ఆమోదంతో సర్పంచులుగా ఎన్నికైన మీరు గ్రామభివృద్ధిలో చైతన్యవంతులై, ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలైన రోడ్లు,డ్రైనేజీలు,గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు,కుల సంఘాల భవనాలు, విధ్యాభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి పై ఇచ్చిన హామీలన్నింటినీ సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తు,ఈ లక్ష్యాలను మరియు హామీలన్నీ సాధించడానికి సర్పంచులందరూ పార్టీలకు అతీతంగా ఏకమై,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి చట్టబద్ధంగా మరియు న్యాయబద్ధంగా మనకు రావలిసిన నిధులు, విధులు,అధికారాల కోసం సంఘటితంగా పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సర్పంచుల సమస్యల యొక్క సాధన కేవలం సర్పంచులందరూ సంఘటితంగా ఏకమైతేనే పనులు జరుగుతాయి అనే ఉద్దేశంతో ఈ యొక్క సర్పంచుల సంఘాన్ని 1995 సంవత్సరంలో శ్రీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘంగా స్థాపించబడింది. అనంతరం తెలంగాణ రాష్ట్రా ఆవిర్భావం తర్వాత చింపుల సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సర్పంచుల సమస్యల పోరాటానికి తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ గా ఏర్పడడం జరిగింది.దాదాపు మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో సర్పంచుల హక్కుల కోసం పోరాడుతూ అనేక సమస్యలకు పరిష్కార మార్గాలను చూపింది పంచాయతీరాజ్ వ్యవస్థ అని అన్నారు.వివిధ ప్రభుత్వాల నుంచి సర్పంచులకు అనుకులమైన జీఓలు,కోర్టు తీర్పులు,విధుల విడుదల సాధించడంలో ఈ సంఘం కీలక పాత్ర పోషించింది.నేడు ప్రజల చేత సర్పంచులుగా ఎన్నికైన మీరందరూ కూడా మీ సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా ఏకమై ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని మనవి చేస్తున్నాము. మన సమస్యల పరిష్కారమే ఎజెండగా 15 జూన్ 2026 సోమవారం నాడు ఉదయం 10.30 నిమిషాలకు వికారాబాద్ జిల్లా సర్పంచుల చైతన్య సదస్సును నిర్వహించడం జరుగుతున్నది.ఈ సదస్సును విజయవంతం చేసి ఇతర జిల్లాల సర్పంచులకు కూడా మార్గదర్శకంగా, ఆదర్శంగా నిలపాలని ప్రెస్ మీట్ ద్వారా తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ కోరడం జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఖమ్మం నరేంద్ర, ప్రధాన కార్యదర్శి బాధేపల్లి సిధార్థ, మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘము అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీపీల సంఘము రాష్ట్ర అధ్యక్షులు శ్రీశైలం, మాజీ జడ్పీటీసీల సంఘము రాష్ట్ర అధ్యక్షులు బెల్లం శ్రీనన్న,మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘము అధ్యక్షులు మధుసూదన్ గుప్త, ప్రస్తుత రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘము అధ్యక్షులు శివారెడ్డి మరియు మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొనగలరు.

## రాపోల్‌లో ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణపై గ్రామసభ

- రైతులు, గ్రామస్తుల అభిప్రాయాల సేకరణ
- 509 ఎకరాల ప్రభుత్వ భూమి, 101.08 ఎకరాల పట్టా భూమి సేకరణ ప్రతిపాదన





**పరిగి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) ఆధ్వర్యంలో ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్ స్థాపన కోసం చేపడుతున్న భూసేకరణ ప్రక్రియలో భాగంగా గురువారం రాపోల్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో భూసేకరణకు సంబంధించిన వివరాలను అధికారులు గ్రామస్తులకు వివరించి, వారి అభిప్రాయాలను సేకరించారు. భూసేకరణ–ఆర్ఎఫ్‌సీటీఎల్ఏఆర్ఆర్ (టీఏ) చట్టం–2013లోని సెక్షన్ 11(1) ప్రకారం చేపడుతున్న ఈ ప్రక్రియకు సంబంధించి ఇప్పటికే పత్రికల ద్వారా ప్రకటనలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్ కోసం మొత్తం 181 మంది రైతులకు సంబంధించిన 509 ఎకరాల ప్రభుత్వ భూమి, 101.08 ఎకరాల 61 రైతుల పట్టా భూమి సేకరణ ప్రతిపాదనలో ఉన్నట్లు వెల్లడించారు. గ్రామసభలో రైతులు, గ్రామస్తులు తమ అభిప్రాయాలు, సూచనలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఆర్డీఓ వాసుచంద్ర, టీజీఐఐసీ అధికారులు, తహసీల్దార్, పరిగి డీఎస్పీ, పరిగి ఎస్ఐతో పాటు రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అధికారులు భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని, రైతుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## అనుమతి ఉన్న అడ్డుకుంటాం

- ఎమ్మెల్యే హామీని ఖాతర్ చేయరా
- జైల్ కన్నా వెళ్తాం ఇసుక తీయనియ్యం
- తహసీల్దార్, కాంట్రాక్టర్ తో వాగ్వివాదం పెట్టుకున్న గ్రామస్తులు
- చేసేది లేక వెనుతిరిగిన అధికారులు, ఇసుక వాహనాలు





**తాండూరు జూన్ 11 ప్రజా జ్యోతి :** ఇసుక తరలించేందుకు ఏవిధమైన అనుమతులు ఉన్నప్పటికీ మేము అడ్డుకొని తీరుతామని తాండూరు మండలం చంద్రవంచ గ్రామానికి చెందిన ప్రజలు వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు. వాహనాల వద్దకు చేరుకున్న సంబదిత కాంట్రాక్టర్ అక్కడికి చేరుకున్నప్పటికీ ఇసుక తరలించేందుకు వెళ్ళనీయమని తెగిసి చెప్పారు. దీంతో తాహసిల్దార్ తారా సింగ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఘటన స్థలానికి చేరుకున్న తాహసిల్దార్ తార సింగ్ కు కూడా గ్రామ ప్రజలు అదే రీతిలో సమాధానం చెప్పారు. కోటపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం కలెక్టర్ ద్వారా ఇసుక అనుమతులు ఉన్నాయని చెప్పే ప్రయత్నం చేసిన ఆ గ్రామ ప్రజలు వినిపించుకోలేదు. గత వారం రోజుల క్రితం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చెప్పిన మాటలు నిజం కాదా అంటూ ప్రశ్నించారు. స్వయంగా ఎమ్మెల్యే ఆదేశాలను కూడా బే ఖాథార్ చేస్తూ ఇసుక అనుమతులు ఏంటి అంటూ ప్రశ్నించారు. గ్రామ ప్రజలను కాదని ఊర్లో నుండి ఒక్క వాహనాన్ని కూడా వెళ్ళనివ్వమని రోడ్డుకు అడ్డంగా నిలబడి వాహనాలను వెనక్కి పంపించారు. ఇప్పటికే కోటపల్లి చెక్ డాం నిర్మాణం పేరుతో నదిలోనుంచి ఇసుక రేణువులు లేకుండా పూర్తిగా తుడుచుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఏముందని యేసుక తరలించేందుకు వస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. మా గ్రామంలో ప్రభుత్వం ద్వారా వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకి కూడా ఇసుక లేని పరిస్థితి వచ్చిందని చెప్పారు. సొంత ఇండ్లు నిర్మించుకోవడానికి ఇసుక తీసుకురావడానికి వెళ్లిన పోలీసులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తుపరిచారు. మా గ్రామంలో ఉన్న వనరులను మేము కాకుండా ఇంకెవరికి దక్కనివ్వమని తెగేసి చెప్పారు. సెదిలేక ఇసుక తరలించే వాహనాలను వెనక్కి తీసుకెళ్లారు నిర్వాహకులు. దీంతో స్థానిక ఉప సర్పంచ్ అక్రమ్, పలువురు వార్డు సభ్యులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీరామ ఎన్‌క్లేవ్ సమస్యలపై మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ప్రత్యేక దృష్టి







- నివాసుల వినతిపత్రం అధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరిత పరిష్కారానికి హామీ

**బోయిన్ పల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని కళింగ ఎన్‌క్లేవ్ పరిధిలో ఉన్న శ్రీరామ ఎన్‌క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాలనీని స్వయంగా సందర్శించిన ఆయన స్థానిక నివాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, ర్యాంప్ నిర్మాణం, వీధుల పారిశుద్ధ్యం, మొక్కల వ్యర్థాల తొలగింపు, రోడ్లపై పార్కింగ్ సమస్య నియంత్రణ, దోమల నివారణ కోసం ఫాగింగ్ నిర్వహణ, తాగునీటి సమస్య వంటి అంశాలపై నివాసులు వినతిపత్రం అందజేశారు.వెంటనే స్పందించిన ముద్దం నర్సింహ యాదవ్ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు ఉదయ రాణి, శ్రీరామ ఎన్‌క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వరరావు, కార్యదర్శి నాగేశ్వర ప్రసాద్, భాస్కర్ రెడ్డి, యమునాచారి, వీరయ్య, నరసింహ, నవీన్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# గత 15ఏళ్ల పాలనలో ఆగమైన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం

- రెండున్నరేళ్లలోనే రూ.3వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు.
- ఎమ్మెల్యే మల్ రెడ్డి చేతుల మీదుగా 400 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ.



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 11(ప్రజాజ్యోతి) :** రెండున్నరేళ్లలో దాదాపు 3వేల కోట్ల రూపాయలు నియోజకవర్గానికి తెచ్చామని రానున్న రోజుల్లో కనీవినీ ఎరుగని రీతిలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు.గత 15ఏళ్ల కాలంలో నియోజకవర్గాన్ని ఆగం చేశారని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్ పేట్ లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. తుర్కయంజాల్ జోన్ కు చెందిన153మందికి,పెద్ద అంబర్ పేట్ లో 140మందికి, అబ్దుల్లాపూర్ మెట్ మండలానికి చెందిన 107 మందికి ఈ చెక్కులు మంజూరయ్యాయి. మొత్తం 400మంది లబ్ధిదారులకు 4కోట్ల 46వేల 400 రూపాయల విలువ చేసే చెక్కులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి పంపిణీ చేశారు. మిగులు నిధులతో ఏర్పడిన తెలంగాణలో పేదలకు పంచాల్సిన సంపదను ఒకే కుటుంబం దోచుకోవటంతోనే నేడు ఆర్థిక కష్టాలు తలెత్తాయని ఆయన ఆరోపించారు. కష్టాలు ఉన్నప్పటికీ అభివృద్ధి–సంక్షేమం విషయంలో సమతూకం పాటిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిస్తోందని చెప్పారు.గతంలో మంత్రులకు సైతం సీఎం అందుబాటులో ఉండేవారు కాదన్న మల్ రెడ్డి ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రజాసమస్యలపై ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటారని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటున్న పార్టీకే ఫ్యూచర్ లేదని చెప్పారు. రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిన ఆయన. తాము చేసే అభివృద్ధిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్టు ఎంపీడీవో శ్రీ వాణి,తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న ముద్దం నర్సింహ యాదవ్



**బోయిన్‌పల్లి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, సాయి కృష్ణ కాలనీకి చెందిన ఆనంద్ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందించిన ఆయన, కొత్త ఇంటిలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం అనంతరం వారు ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ముద్దం నర్సింహ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైద్యానికి రూ.3 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

- పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడి



**బోయిన్ పల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం తన నివాస కార్యాలయంలో నిరుపేద కుటుంబానికి వైద్య చికిత్స నిమిత్తం రూ.3 లక్షల విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను అందజేశారు. రసూల్‌పుర ఇందిరమ్మ నగర్‌కు చెందిన రాజుకు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం ప్రభుత్వం ద్వారా రూ.3 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, పేదవాడి వైద్యానికి డబ్బు అడ్డు రాకూడదనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

## మహిళల మనసు దోచుకున్న కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్

- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో భావోద్వేగా సన్నివేశం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 11(ప్రజాజ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా గురువారం పెద్ద అంబర్పేట్ ఔటర్ రింగ్ రోడ్ సమీపంలోని తారా కన్వెన్షన్ లో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా టి పి సి సి కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ ఆధ్వర్యంలో 56 చెక్కులను పంపిణీ చేశారు.ఈ క్రమంలో చెక్కు అందుకున్న ఓ మహిళ తీవ్ర భావోద్వేగానికి లోనై కొత్త కుర్మ మంగమ్మ వద్దకు చేరుకొని ఆమెను హత్తుకొని కంటనీరు పెట్టుకున్నారు.మీ సహకారం కృషి వల్లనే నేడు తనకు ఈ చెక్కు రూపంలో సాయం అందిందని కంటనీరు రూపంలో మంగమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ పేదల బాధలు తనకు తెలుసునని నమ్ముకున్న వారికి న్యాయం చేయడమే తమకు తెలుసన్నారు. పేదల కష్టాలు తెలుసుకొని వారికి సాయం చేయడంలో ఉన్న ఆత్మ సంతృప్తి మరెందులోనూ దొరకదు అన్నారు.

## వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిన వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వీరయ్య



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 11 (ప్రజాజ్యోతి) :** వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వీరయ్య తన పదవి కాలంలో వికలాంగుల సంక్షేమం కోసం ఒరగబెట్టింది ఏం లేదని తెలంగాణ ప్రతిభావంతుల వికలాంగుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.పాండు యాదవ్ తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడారు. సంస్థ చైర్మన్ వీరయ్య సహకార సంస్థ ద్వారా అందించే బ్యాటరీ వీల్ చైర్స్ నాసిరకం అందించడంతో అవి కొన్ని రోజులకే మూలపడ్డాయి అన్నారు. కేవలం మోటారు వాహనాలు మాత్రమే పంచుతూ ఇతర సమస్యలను పక్కదారి పట్టించారన్నారు. బ్యాటరీ ట్రై సైకిల్స్ చాలామంది వికలాంగుల సోదరులకు అందించారని బ్యాటరీలు రిపేర్ కావడంతో బ్యాటరీ సైకిల్స్ మూలన పడవేయవలసిన పరిస్థితి దాపురించిందన్నారు. వికలాంగుల సహకార సంస్థలో ఉన్న ఉద్యోగాల భర్తీపై మూసే ఎత్తడం లేదన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ కు స్వతంత్ర లేదని, వికలాంగుల సహకార సంస్థ కొంతమంది ఉద్యోగులకు పిఆర్సీలు లేవని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్, వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్ నేటికీ అమలుకు నోచుకోలేదు అన్నారు.గత ప్రభుత్వం వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ పదవిని 10 సంవత్సరాల పాటు ఉండే ఆనవాయితీకి స్వస్తి పలికి కాంగ్రెస్ పార్టీలో చురుకైన కష్టపడి పని చేసే వ్యక్తి, వికలాంగుల సహకార సంస్థ కృషిచేసి సమస్యను పరిష్కరించే వారికే వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ బాధ్యతలను కట్టబెట్టాలన్నారు.

# మేడిపల్లిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మేడిపల్లి జూన్ 11ప్రజా జ్యోతి
జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమం కొనసాగుతోంది. మేడిపల్లి గ్రామానికి చెందిన పలువురు వార్డు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కేతవేణి రాజేష్, దోజ్ రాకేష్, తునికి రాజు, గడ్డ రాజశేఖర్, కుదుదుల వంశీ, రణవేణి గంగారెడ్డి, చిపిరిశెట్టి గంగాశేఖర్, మెట్టు నాగరాజు, బుక్కి రాజశేఖర్‌లకు ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి



మార్కెట్ కమిటీ చైర్మన్ మదం వినోద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, బొంగోని రాజా గౌడ్, మేదరి లాజర్, ఊరుమడ్ల నర్సయ్య, మార్గం నర్సారెడ్డి, బలగం రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాజా రాంపల్లి లో డాగ్ స్క్వాడ్,బాంబ్ స్క్వాడ్ తో పోలీసుల విస్తృత తనిఖీలు.

ఎండపల్లి, జూన్ 11,ప్రజా జ్యోతి,
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపిఎస్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా యాంటీ డ్రగ్ నార్కోటిక్ టీమ్ ట్రెయిన్డ్ డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రతి మండలంలోని ప్రధాన ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, డిఎస్పి పురుషోత్తం రెడ్డి సూచనలతో ధర్మపురి సీఐ ఎ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పి ఉదయ్ కుమార్, వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ పర్యవేక్షణలో బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ బృందాలతో కలిసి మండలంలోని రాజరాంపల్లి గ్రామం లోని పలు



షాప్ లలో గంజాయి ,ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల కోసం విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సంధర్భంగా గ్రామం లోని వివేకానంద కూడలి ప్రాంతంలో ఉన్న కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు, బస్టాండు అనుమానాస్పద ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, ఆరోగ్యంతో పాటు కుటుంబ మరియు సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. అలాంటి నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు,

## రామాలయానికి 10 గంటల భూమి విరాళం

(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూన్ 11)
కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామనికి చెందిన న్యాత గంగారం సీతారామచంద్రస్వామి ఆలయానికి స్వతాగ 10 గుంటల భూమిని



ఆలయ అభివృద్ధికి విరాళంగా ఇచ్చి భక్తి భావాన్ని చాటుకున్నారు కాగా అట్టి భూమి విలువ 15 లక్షలు గా ఉంటుందని వాలేటి భూమిని రామాలయం కమిటీ అభివృద్ధికి ఇవ్వడం ఆనందదాయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు వారు చేసిన మంచి పనికి గాను తమ వంతు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోడ రంజిత్ రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

కథలాపూర్, జూన్ 11(ప్రజాజ్యోతి):
కథలాపూర్ మండలం సిరికొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డికి బదిలీ సందర్భంగా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా నర్సారెడ్డి కోరుట్ల మండలంలోని మోహనరావుపేట గ్రామ పంచాయతీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు,



గ్రామ పెద్దలు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. సిరికొండ గ్రామంలో విధులు నిర్వహించిన కాలంలో గ్రామాభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించినందుకు పలువురు ప్రశంసించారు. కార్యదర్శి నర్సారెడ్డి మాట్లాడుతూ, తనకు సహకరించిన గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త బాధ్యతలను కూడా అదే అంకితభావంతో నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య

### బడిబాట కార్యక్రమంలో ఇటిక్యాల సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి

రాయికల్, జూన్ 11 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి లు అన్నారు. ఇటిక్యాల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో వారు పాల్గొని విద్యార్థుల చేర్పును పెంచేందుకు ఉపాధ్యాయ బృందంతో కలిసి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటిక్యాల గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులందరు తమ బాధ్యత గా తీసుకోవాలని అన్నారు.



గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదిన వారే ఉన్నత పదవులు, ఉన్నత శిఖరాలు అదిరోహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హన్మంతరావు, ఎద్దండి రమేష్ రెడ్డి, స్వర్ణలత, రాజం తదితరులు పాల్గొన్నారు.

## సవాళ్లను దాటి ధాన్యం తరలింపు: రైతు పక్షపాతిగా నిలిచిన సర్పంచ్ రాజగోపాల్ రావు!

బీర్‌పూర్, జూన్ 11 (ప్రజా జ్యోతి):
బీర్ పూర్ మండలంలోని తుంగుర్ గ్రామంలో ఈ ఏడాది వడ్ల కొనుగోలు ప్రక్రియ రికార్డు



స్థాయిలో అత్యంత వేగవంతంగా పూర్తయింది. ప్రారంభంలో ఎదురైన రవాణా ఇబ్బందులు, లారీల కొరతను అధిగమించడానికి సర్పంచ్ రాజగోపాల్ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అధికారులతో నిత్యం చర్చిస్తూ, లారీలతో పాటు ప్రత్యామ్నాయంగా ట్రాక్టర్లను ఏర్పాటు చేసి ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించారు. అకాల వర్షాలు, విమర్శలు ఎదురైనప్పటికీ వాటన్నిటినీ తట్టుకుంటూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగి గ్రామస్తులచే 'గ్రామ చాణక్యుడు' అనిపించుకున్నారు. కొనుగోళ్ల ముగింపు సందర్భంగా రాత్రింబవళ్లు శ్రమించిన హమాలీలను శాలువాలతో ఘనంగా సత్కరించి, మిఠాయిలు తినిపించి రాజగోపాల్ రావు తన ఉదారతను చాటుకున్నారు. ఒక రైతు బిడ్డగా సాటి రైతులను, కష్టపడే కార్మికులను గౌరవించిన సర్పంచ్ నాయకత్వంపై తుంగూరు రైతాంగం వేనోళ్ల ప్రశంసలు కురిపిస్తోంది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ముప్పాల రామచంద్రరావు, ఉప సర్పంచ్ లింగన్న, కందనకుంట గ్రామ సర్పంచ్ నర్సయ్య, మరియు గ్రామ వార్డు మెంబర్లు రాజశేఖర్, తిరుపతి, లక్ష్మణ్, శ్రీనివాస్ , మహేష్, శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి మల్లికార్జున్, జిపిఓ రఫిక్ , సీఈఓ తిరుపతి, దోసరపు బుచ్చన్న, కిషన్, రాజు, మరియు రైతులు పాల్గొన్నారు.

# బదిలీ రద్దు..

-పెద్దపల్లికే మళ్లీ డాక్టర్ శ్రీధర్!
-ప్రజల ఆకాంక్షకు ఫలితం
-జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా కొనసాగింపు
-మెరుగైన వైద్య సేవలకు గుర్తింపే పునర్నియామకం

పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 11 ప్రజాజ్యోతి:
పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బదిలీ రద్దు కావడంతో జిల్లా ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆసుపత్రి అభివృద్ధికి, వైద్య సేవల విస్తరణకు విశేష కృషి చేసిన డాక్టర్ శ్రీధర్ మళ్లీ అదే హోదాలో కొనసాగేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీసీహెచ్ఎస్)గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీధర్, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయనను వరంగల్ జిల్లా కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్రంలోనే ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ఆయన చేసిన కృషి, రోగులకు అందించిన మెరుగైన సేవలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ శ్రీధర్‌ను పెద్దపల్లిలోనే కొనసాగించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.




కార్పొరేట్ స్థాయి వైద్య సేవల దిశగా అడుగులు
డాక్టర్ శ్రీధర్ బాధ్యతలు చేపట్టిన తరువాత జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సంస్కరణలు అమలయ్యాయి. ఆసుపత్రి మౌలిక సదుపాయాల మెరుగుదల, నిపుణుల వైద్య సేవల అందుబాటు, ఆధునిక పరికరాల వినియోగం, క్లిష్టమైన శస్త్రచికిత్సల నిర్వహణ వంటి అంశాల్లో విశేష పురోగతి నమోదైంది.ప్రభుత్వ ఆసుపత్రిలోనే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సహకారంతో అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఫలితంగా గతంలో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించే రోగులు ప్రస్తుతం జిల్లా ఆసుపత్రినే ఆశ్రయిస్తున్నారు.
పెరిగిన రోగుల సంఖ్యే నిదర్శనం
ప్రస్తుతం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రోజుకు సుమారు వెయ్యి నుంచి పదిహేను వందల వరకు ఔట్ పేషెంట్లు వస్తుండటం అక్కడి వైద్య సేవలపై ప్రజల్లో పెరిగిన విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోంది. అత్యవసర వైద్యం, శస్త్రచికిత్సలు, ప్రత్యేక వైద్య విభాగాల సేవలు మరింత బలోపేతం కావడంతో ఆసుపత్రి ఖ్యాతి జిల్లాతో పాటు పొరుగు ప్రాంతాలకు కూడా విస్తరించింది. ఈ నేపథ్యంలో డాక్టర్ శ్రీధర్ బదిలీ వార్త వెలువడగానే ప్రజలు, రాజకీయ నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, వైద్య సిబ్బంది ఆయనను పెద్దపల్లిలోనే కొనసాగించాలని కోరినట్లు సమాచారం.
సుల్తానాబాద్ పోస్టింగ్‌తో పాటు డిప్యూటేషన్ బాధ్యతలు
ప్రభుత్వం తాజాగా డాక్టర్ శ్రీధర్ బదిలీని రద్దు చేసి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టింగ్ ఇచ్చింది. అదే సమయంలో డిప్యూటేషన్‌పై పెద్దపల్లి జిల్లా డీసీహెచ్ఎస్‌గా కొనసాగించడంతో పాటు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ బాధ్యతలను కూడా అప్పగించింది.
"మళ్లీ సేవ చేసే అవకాశం రావడం గర్వకారణం"
– డాక్టర్ శ్రీధర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్
ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, తన పదవీకాలం పూర్తికావడంతో బదిలీ జరిగినప్పటికీ ప్రజలు, ప్రజాప్రతినిధులు తనపై ఉంచిన విశ్వాసంతో మళ్లీ పెద్దపల్లిలోనే సేవ చేసే అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. "నేను అందించిన సేవలకు గుర్తింపుగా మళ్లీ ఇదే ప్రాంతంలో పని చేసే అవకాశం రావడం గర్వకారణం. ఇప్పుడు నాపై మరింత బాధ్యత పెరిగింది. రెట్టించిన ఉత్సాహంతో వైద్య సేవలను మరింత మెరుగుపరుస్తాను. పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటాను" అని పేర్కొన్నారు. తనకు మళ్లీ అవకాశం కల్పించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విధి నిర్వహణలో నాకు సహకరిస్తూ నేను చేస్తున్న కార్యక్రమాలను ప్రచారంలోకి తీసుకొచ్చిన మీడియా సంస్థలకు ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వైద్య అవసరాల కోసం ప్రజలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎంసీహెచ్ భవనంలోని తన ఛాంబర్‌లో నేరుగా కలుసుకోవచ్చని, అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలూ ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.
ప్రజల్లో హర్షం డాక్టర్ శ్రీధర్ బదిలీ రద్దు కావడం, మళ్లీ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా కొనసాగడం పట్ల ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, వైద్య సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఆసుపత్రి అభివృద్ధి మరింత వేగవంతమవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## రెడ్డి సంఘం అధ్యక్షుడు కి సన్మానం

ఇల్లంతకుంట జూన్ 11(ప్రజజ్యోతి)
ఇల్లంతకుంట మండలం వెల్జిపురం ఆదర్శ రెడ్డి సంఘం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఓరం శివారెడ్డిని గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ పటేల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శివారెడ్డితో పాటు ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మందటి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వంగపల్లి లక్ష్మారెడ్డిలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.సంఘం అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుండ వెంకటేశం, దేశెట్టి బాబు చందర్, మూల బాల్ రెడ్డి,




వంగపల్లి కనకారెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, మందాటి బాల్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతుర్తిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహణ

### నిబంధనలు పాటించని 33 వాహనాలకు జరిమానాలు



ధర్మారం,జూన్11(ప్రజా జ్యోతి న్యూస్):
ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో గురువారం ఉదయం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనాల తనిఖీలు చేపట్టి సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు,3 ఇతర వాహనాలకు జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు గంజాయి,ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.అలాగే రోడ్డు భద్రతా నియమాలు పాటించడం,సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత,మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బసంత్‌నగర్ ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అధికారులు సూచించారు.

## నిజామాబాద్ ఏఎంసీ కార్యాలయంలో సాధారణ సమావేశం.

కొనరావుపేట, జూన్ 11(ప్రజా జ్యోతి)
కొనరావుపేట మండలం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అధ్యక్షతన పాలకవర్గ సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆదాయ వ్యయాలను ఆమోదించుటకై అలాగే అభివృద్ధి పనుల కొరకై చర్చించరూ. నిజామాబాద్ మార్కెట్ కార్యాలయ ఆవరణలో ధాన్యం నిల్వ చేయడానికి ఒక గోదాము నాగారంలో ఒక గోదాము అలాగే కార్యాలయ ఆవరణలో నీరు నిలవకుండా ఉండడానికి మట్టి పోయడానికి చర్చించినట్లు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నియామకమైన మానుక సత్యం ను మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు ముత్యాల శ్రీనివాస్, మందాల లింబయ్య, నాయన ప్రభాకర్ రెడ్డి, వెంగలి వెంకటేశం, గొట్టపర్తి లత ,అప్పాల నాగభూషణం, మ్యకల



ప్రభాకర్, సాసల మల్లేశం, అజీమ్ పాషా, బాసెట్టి నాగరాజు, ఇస్లావత్ వాల్యా నాయక్, ఉప్పుల రాజు ,కార్యదర్శి సత్యనారాయణ ,సిబ్బంది పాల్గొన్నారు.

## మెరు కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాల జాతర

మేడిపల్లి,జూన్11 ప్రజా జ్యోతి
మండల కేంద్రంలోని మెరు కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాల జాతర భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.



మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మకిలి దాస్, దేశవేణి కృష్ణ, యువత, మహిళలు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామాలయంలో బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు

చొప్పదండి, జూన్ 11 (ప్రజా జ్యోతి):
భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ ఆధ్వర్యంలో, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ చరిత్రలోనే అత్యధిక రోజులు (4399 రోజులు) ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించిన నాయకుడిగా చరిత్రలో నిలిచిన సందర్భంగా, అలాగే దేశానికి మరిన్ని సంవత్సరాలు వారి సేవలు అందాలని ఆకాంక్షిస్తూ చొప్పదండి పురాతన రామాలయం ఆలయంలో గురువారం ప్రత్యేక అర్చన, పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజా సంక్షేమం, దేశ భద్రత, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచడంలో మోదీ పాత్ర విశేషమని పేర్కొన్నారు.ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,పట్టణ ప్రధానకార్యదర్శిలు జిట్టా కుమార్,చల్లా అనూష్,మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్,ఉపాధ్యక్షులు అర్దవెల్లి శ్రీనివాస్,కోటగిరి ప్రశాంత్ పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంపూర్ణ ఆరోగ్యంతో దేశానికి మరింత కాలం సేవలందించాలని ప్రార్థనలు చేశారు.



## నిమ్స్ లో చికిత్స కోసం రెండు లక్షల యాభై వేల రూపాయల యల్ ఓ సీ అందజేత

### -కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

గంభీరావుపేట జూన్ 11 ( ప్రజా జ్యోతి);
కిడ్నీ సమస్య తో బాధపడుతున్న గంభీరావుపేట మండలం శ్రీగాథ గ్రామానికి చెందిన బందెల శంకరయ్య కు మంజూరీ అయిన రెండు లక్షల యాభై వేల రూపాయల సీ ఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి నీ కాంగ్రెస్



పార్టీ రాష్ట నాయకులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు గురువారం రోజున అందజేశారు. వ్యాధి చికిత్స కోసం ఆర్థికం గా ఇబ్బంది పడుతున్న శంకరయ్య పరిస్థితినీ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గార్ల దృష్టికీ తీసుకపోవడం తో వెంటనే స్పందించిన వారు రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ ఓ సి నీ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మంజూరు చేశారని పర్శ హన్మాండ్లుతెలిపారు,మంజూరుకి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు కే కే మహేందర్ రెడ్డి గార్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బందెల రాజు,నాయకులు బందెల ప్రదీప్,గౌరినేని శ్రవణ్ రావు,పర్శ శ్రీనివాస్,వేముల వెంకట్ గౌడ్,బందెల ప్రకాష్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కె జి బి వి కళాశాలలో ఆతిది అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఇల్లంతకుంట జూన్ 11(ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కె.జి. బి. వి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థినులకు బోధించడానికి అతిధి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని స్పెషలఫిసర్ కె శిరీష గురువారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు అభ్యర్థులు
తెలుగు , ఇంగ్లీష్ , మ్యాథ్స్ , ఫిజిక్స్ , కెమిస్ట్రీ , బోటనీ , జూవాలజి సబ్జెక్టులు బోధించడానికి అర్హత కలిగిన అభ్యర్థుల నుండి తేదీ 11/06/26 నుండి 13/06/26 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు ఫారములు సంబంధిత విద్యార్హత నకలు కాపీలను కె జి బి వి ఇల్లంతకుంట పాఠశాలలో అందజేయగలరని తెలియజేయడమైనది. సంబంధిత సబ్జెక్ట్ లో పి.జి మరియు బి. ఎడ్ లో 55 % మార్కులతో పాటు మరియు అనుభవం కలిగి ఉన్నవారు అర్హులు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## ఎడిఎ, కరుణశ్రీ



**కారేపల్లి, జూన్ 11, ప్రజా జ్యోతి:** నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఎ డి ఎ టి . కరుణశ్రీ తెలియజేశారు. సింగరేణి మండల పరిధిలో గల విత్తనాల దుకాణాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు డీలర్లు విధిగా బిల్లులు ఇవ్వాలని తెలిపారు. సీతారాంపురం, అప్పాయిగూడెం గ్రామాలలో రైతులకు ఎల్ నినో ప్రభావం ఉన్నందున ఎక్కువ నీటిని వినియోగించే పంటలైన వరి, మిరప పంటలకు బదులుగా, ఆరుతడి పంటలైన నూనె గింజ పంటలు, పప్పుధాన్యాలు, తృణ ధాన్యాల పంటలు సాగు చేయాలని సూచించారు. భూమిలో సరిపడ తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు విత్తుకోవాలని, లైసెన్స్ పొందిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి ఎవరైనా ఊరిలో తిరిగి విత్తనాలు అమ్మితే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా డి ఏ పి కి ప్రత్యామ్నాయంగా నానో డి ఏ పి వాడాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్, ఏఈఓలు బి. నరేష్ , ఎస్.కె మున్నీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండల సర్వేయర్‌గా వినయ్ కుమార్



**కారేపల్లి, జూన్ 11, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల సర్వేయర్ గా ఈ. వినయ్ కుమార్ గురువారం మండలానికి బదిలీపై వచ్చారు. మండల తాసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లను కలిసి జాయినింగ్ లెటర్ అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి వినయ్ కుమార్ బదిలీపై సింగరేణి మండల సర్వేయర్ గా వచ్చారు. వినయ్ కుమార్ గతంలో అన్నపురెడ్డిపల్లి, కొత్తగూడెం మండల తాసిల్దార్ కార్యాలయాలలో పనిచేసినట్లు తెలిపారు. మండల ప్రజలకు సంబంధించిన సర్వే కార్యక్రమాలను మండల తాసిల్దార్ కు తెలియపరిస్తే వారి ఆదేశాల మేరకు అట్టి భూములను సర్వే చేయటానికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# ఇంటర్ సప్లమెంటరీ ఫలితాలలో ఎస్‌జేకేయం విద్యార్థుల ప్రభంజనం



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** గురువారం నాడు ఇంటర్ బోర్డు ప్రకటించిన సప్లమెంటరీ ఫలితాలలో ఎస్ జె కే యం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగం నందు నాగులవంచ భవ్య శ్రీ 470 మార్కులకు 463 మార్కులు సాధించారు. పెసల అనిత 460, వీ శ్రీ చైతన్య 457, వై అంకిత 454, జై శైలజ 453 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు దేవరకొండ సాత్విక 422 మార్కులు సాధించారు. సిహెచ్ ఆశ్రిత 415, దేవరకొండ అమూల్య 413 మార్కులు సాధించారు. సిఇసి విభాగంలో 500 మార్కులకు జి అమూల్య 412 మార్కులు సాధించారు. ఘనమైన మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల డైరెక్టర్ దండం సత్యనారాయణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ నాగిరెడ్డి సౌజన్య, అధ్యాపకులు అభినందించారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం




**మధిర ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీకుమారి కళ్యాణ్ గార్ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు మహోన్నతమైన అన్నదానం గురువారం వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు ఈ సందర్భంగా వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న కళ్యాణ్ లక్ష్మి కుమారి గార్ల కు అభినందనలు తెలియజేస్తూ.. అన్నదానం నిర్వహించిన వారి కుమార్తె కుమారుడు రుషిత శ్రీ కి జయ రుషిత్ కు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వాహకులు రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వెంకటాపురంలో
# బడిబాట ప్రచారానికి విశేష స్పందన



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** వెంకటాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెల్లంకి నాగరాజు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఆటో మైక్ ప్రచారం, కరపత్రాల పంపిణీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న ఉచిత సౌకర్యాలు, పాఠశాల విజయాలు, విద్యార్థుల ప్రతిభతో పాటు 2026-27 విద్యా సంవత్సరంలో ప్రారంభం కానున్న ఫ్రీ ప్రీ-ప్రైమరీ విద్యపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ శ్రీ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, నూతన విద్యార్థులు విశేషంగా స్పందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. రామారావు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో అధ్వానంగా పారిశుద్ధ్యం

## కాలనీల్లో కాల్వలు పూడిక తీయక రోడ్లపైకి వస్తున్న మురుగునీరు



**భద్రాచలం టౌన్ , జూన్ 11 , ప్రజాజ్యోతి** భద్రాచలంలో పారిశుధ్యం అధ్వానంగా తయారైందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ప్రధాన వీధుల్లోనే పారిశుద్య చర్యలు చేపడుతూ కాలనీల్లో సిబ్బంది సరిగా వెళ్లక ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతోందని పలు కాలనీవాసులు వాపోస్తున్నారు. భగవాన్‌దాస్ కాలనీ, లంబాడీ కాలనీ, ఎంపీ కాలనీ, అశోకనగర్ కొత్తకాలనీ ఇలా పలు కాలనీల్లో మురుగునీరు కాల్వల్లో పేరుకుపోయి పూడిక తీయకపోవడంతో ఆ నీరంతా రోడ్లపైకి చేరుతోంది. సీతారామ నగర్ కాలనీ మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య వీధిలోని కాల్వలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి మురుగునీరంతా రోడ్లపైకి చేరింది. దీంతో కాలనీ సవాసులు గ్రామ ప ంచా య ు తీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరి ష్కారం కాలేదు. కొన్ని చోట్ల కాల్వలు పాతకాలం నాటివి కావడం కూడా ఇప్పుడున్న ఇళ్లకు సరిపోవడం లేదు. వాటిని తిరిగి నిర్మించాల్సి ఉంది. రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ షిర్డీ సాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు

## – అభిషేకాలు అన్నదానాలను భారీగా పాల్గొన్న భక్తులు



**అశ్వారావుపేట, జూన్ 11, ప్రజాజ్యోతి :** మండలంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరాలలో సందర్భంగా అశ్వారావుపేట మండలంలోని గురువారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే



భక్తులు భారీ సంఖ్యలో ఆలయాలకు చేరుకుని బాబా దర్శనం చేసుకున్నారు. వినాయకపురం గ్రామంలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం లో ఉదయం నుంచి భక్తులు పూజలలో పాల్గొన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని జంగారెడ్డిగూడెం రోడ్డులో ఉన్న శ్రీ జ్ఞాన సాయిబాబా మందిరంలో కొలువుతీరిన సాయినాధునికి పాలు, పెరుగు, తేనె, పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించి, అనంతరం ప్రత్యేక అలంకరణలు చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య హారతులు, భజనలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. అలాగే ఆలయాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మహిళలు, యువకులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు సాయిబాబా ఆశీస్సులతో కుటుంబాలకు శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవా సమితి సభ్యులు పంబి హరిబాబు, మంగదొడ్డి మురళీకృష్ణ,, పృథ్వి, నవీన్, గౌరీ, పావని,స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో అద్భుత అవకాశాలు

## – ఉద్యోగ, వ్యాపార, పరిశోధనకు వ్యవసాయమే మూలం
## – మీతో మీరు మాట్లాడుకుంటూ నైపుణ్యాలను పెంచుకోండి: హరీష్ ఆర్‌వి



**అశ్వారావుపేట, జూన్ 11, ప్రజాజ్యోతి :** వ్యవసాయ రంగం ఉద్యోగ, వ్యాపార, పరిశోధనా అవకాశాలకు మూలస్తంభంగా నిలుస్తోందని 1990 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థి హరీష్ ఆర్.వి పేర్కొన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. హేమంత్ కుమార్, అధ్యక్షతన డా. కే శిరీష డా. టి. శ్రావణ్, డా. రాంప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వ్యవసాయ కళాశాలలో "బి ఎస్ సి అగ్రికల్చర్ విద్యార్థుల కు విస్తృతమైన అవకాశాలు" అనే అంశంపై



ఆయన అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత వ్యవసాయ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను గుర్తించి, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. వ్యక్తిగత అభివృద్ధికి ఆత్మపరిశీలన ఎంతో అవసరమని, "మీతో మీరు మాట్లాడుకుంటూ మీ సామర్థ్యాలను, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతికత, ఆవిష్కరణలు, పరిశోధనలకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థల్లో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని ఆయన వివరించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల శ్రీహరికోట లాంటిదని, కృషితో విద్యార్థులు రాకెట్ లా



దూసుకుపోవాలన్నారు. రైతులు, విద్యార్థులు, యువ పారిశ్రామికవేత్తలు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా సమ్మక్క సారలమ్మ జాతర



**చర్ల, జూన్ 11:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని దానవాయిపేట గ్రామంలోని కారం మోహన్ (మహి) ఆలయ ప్రాంగణంలో సమ్మక్క--సారలమ్మ తల్లుల జాతర గురువారం భక్తిశ్రద్ధలతో, ఆదివాసీ సంప్రదాయాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరతరాలుగా కొనసాగుతున్న గిరిజన ఆచారాలను పాటిస్తూ ఆదివాసీ పెద్దల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు. జాతర సందర్భంగా డప్పు చప్పుళ్లతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఆదివాసీ మహిళలు, యువకులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచిన ఈ నృత్యాలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రకృతిని దైవస్వరూపంగా భావించే ఆదివాసీల విశ్వాసాలు ప్రతి కార్యక్రమంలో ప్రతిఫలించాయి. వెదురు, ఆకులు, అడవి పూలతో ప్రత్యేకంగా అలంకరించిన మండపం సందర్శకులను ఆకట్టుకుంది. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న ఆదివాసీలు తమ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కులమతాలకు అతీతంగా జాతరలో పాల్గొని సామరస్యాన్ని చాటుకున్నారు. ఆదివాసీ సోదరులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని జాతర విజయవంతానికి సహకరించారు. గ్రామ ప్రజల ఐక్యత, పరస్పర సహకారం ఈ వేడుకలో స్పష్టంగా కనిపించిందని పలువురు పేర్కొన్నారు. అంతరించిపోతున్న ఆదివాసీ సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షించడంతో పాటు నేటి యువతకు వాటి ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. సమ్మక్క--సారలమ్మ తల్లుల చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం టౌన్ , జూన్ 11 , ప్రజాజ్యోతి,** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో గురువారం స్వామి వారి కల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.



## మిర్చి కొనుగోళ్లను ప్రారంభించిన
# మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర ప్రజా జ్యోతి** మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్లో గురువారం మిర్చి కొనుగోలను మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మార్కెట్ను రెగ్యులర్ మార్కెట్ యాడ్ గా మార్చుటకు ఇప్పటికే లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చి ఉన్నారు. భవిష్యత్తులో ఈ యార్డ్ లో రైతులు పండించిన పంట నిరంతర క్రయవిక్రయాలు జరుగుతాయి. మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను రెగ్యులర్ మార్కెట్ గా అనుమతించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి మధిర నియోజకవర్గ రైతులు పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. మొదటి రోజు కొనుగోళ్ళలో అత్యధికంగా బి, రవి కుమార్ అనే రైతు తేజ రకం మిర్చి 18 బస్తాలు క్రిష్ణా అనే ట్రేడర్ 22.000 రూ//ల రేటుకు దక్కించుకున్నారు. జిల్లాలోని మధిర వ్యవసాయ మార్కెట్ లో అత్యధిక ధర 22.000 రూ, లు జెండా పాట పలికింది. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్,టౌన్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,పులిబండ్ల చిట్టిబాబు,కోల్డ్ స్టోరేజ్ యజమానులు మందడపు రామకృష్ణ,కళ్యాణపు పుల్లారావు,కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం మరియు ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యం..అపహాస్యం..

**– మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఖండిస్తున్నాం**
**–ప్రతిపక్షాలు లేకుండా చేయాలని బిజెపి కుట్ర**
**– చిన్నంశెట్టి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**



**అశ్వారావుపేట, జూన్ 11, ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీ నేత మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని, అలాంటి హక్కులను కాలరాస్తూ నామినేషన్‌ను తిరస్కరించడం అన్యాయమని అన్నారు. దేశంలో ప్రతిపక్షాల గొంతును నొక్కివేయడానికి, ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరచడానికి బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాల్సిన సమయంలో ఇలాంటి చర్యలు ప్రజల్లో అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ నిర్ణయాన్ని వెంటనే పునఃసమీక్షించి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలని లేనిపక్షంలో న్యాయస్థానాల ద్వారానైనా హక్కులను కాపాడుకుంటామన్నారు.

**మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి చేస్తున్న ఘనత ఎమ్మెల్యే జారేదే**

మారుమూల అటవీ ప్రాంత గ్రామాలను సైతం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ఎమ్మెల్యే జారేకే దక్కుతుందని, అభివృద్ధి ఎలా ఉంటుందో చూడాలంటే అటవీ గ్రామాలైన చెన్నాపురం, గోగులపూడి గ్రామాలను సందర్శించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరవేయడంలో ఎమ్మెల్యే జారే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ప్రతి లబ్ధిదారు ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలును స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మ రాంబాబు, లక్ష్మీనారాయణ, జూపల్లి ప్రమోద్, మండల మహిళ అధ్యక్షురాలు శిరీష, సత్యం రామకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులే ప్రగతికి పునాది





**చర్ల, జూన్ 11 :(ప్రజాజ్యోతి):** చర్ల మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు దేశ అమ్మాజి, కొమరం ధనలక్ష్మి కలిసి మండలంలోని లక్ష్మీకాలనీ, దేవానగరం, దోసిళ్లపల్లి గ్రామాలను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దేశ అమ్మాజి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి, విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందించే కేంద్రాలుగా నిలుస్తున్నాయని అన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులను కోరారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో బోధన జరుగుతోందని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ, విశాలమైన తరగతి గదులు, ప్రతి నెల తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించడం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అలాగే పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. రుచికరమైన మధ్యాహ్న భోజనం, సురక్షిత తాగునీరు, డిజిటల్ తరగతులు, ఐఎఫ్‌పీ ప్యానెల్ ద్వారా బోధన, సైన్స్ ప్రయోగశాల, ఉచిత వైద్య పరీక్షలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు తదితర సదుపాయాలతో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, నైపుణ్యాల పెంపొందనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంటూ, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు

## – భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్
## – అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన పోలీసులు

**భద్రాచలం టౌన్ , జూన్ 11 , ప్రజాజ్యోతి,** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అనుమానిత వ్యక్తులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులే ధ్యేయంగా సోదాలు చేపట్టామని డిఎస్పి అరుణ్ కుమార్ తెలిపారు. భద్రాచలం పట్టణంలోని వివిధ లాడ్జిలతో పాటు స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ఈ తనిఖీలు కొనసాగాయి. ఫింగర్ ప్రింట్ డివైజ్‌లు, డాగ్ స్క్వాడ్ బృందాలతో లాడ్జిలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సోదాల సమయంలో లాడ్జిల్లో యజమానులు, మేనేజర్లు, సిబ్బంది పూర్తి వివరాలు సేకరించి, లాడ్జిలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. సీసీ టీవీ ఫుటేజ్ కనీసం రెండు నెలల పాటు బ్యాకప్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. అలాగే లాడ్జి వెలుపల రహదారిపై వచ్చి పోయే వాహనాల కదలికలను స్పష్టంగా రికార్డు అయ్యేలా కెమెరాలను రోడ్డు వైపు అమర్చాలని ఆదేశించారు. పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించినట్లయితే పోలీస్ వారికి తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో సిఐ నాగరాజు, సబ్ ఇన్స్‌పెక్టర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## పేద కుటుంబాలకు ప్రభుత్వ చేయూత

అందోల్, జూన్ 11 (ప్రజాజ్యోతి): పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అందోల్–జోగిపేట పురపాలక సంఘం పరిధిలో 41 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించి 28 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, 13 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ పథకాల చెక్కులను





అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, వివాహాల సందర్భంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, 1వ వార్డు కౌన్సిలర్ అరుణ్ కుమార్, 2వ వార్డు కౌన్సిలర్ కోశికే రాజశేఖర్, 3వ వార్డు కౌన్సిలర్ అరుణ కుమారి, 8వ వార్డు కౌన్సిలర్ నాగరత్నం గౌడ్, 16వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, ఏఈ శ్రీకాంత్, టీఎంసీ బిక్షపతి గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హుగ్గెల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం

## పాల్గొన్న గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి

జహీరాబాద్,జూన్ 11(ప్రజా జ్యోతి న్యూస్): నియోజకవర్గ జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి గ్రామ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రామంలో నాలుగు సంవత్సరాలు పూర్తి





చేసుకున్న పిల్లలను గుర్తించి ప్రీ ప్రైమరీ స్కూల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులకు అవగాహన చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు మళ్ళీ పాఠశాలకు వచ్చే విధంగా ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత యూనిఫామ్, మధ్యాహ్నం భోజనంలో పౌష్టికాహారం, ఉచిత పెన్ను, పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు కాక అదనంగా పలు సౌకర్యాలను పేద విద్యార్థులకు కల్పించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బడిబాట – విద్యాబాట, ప్రతి పిల్లవాడు బడికి రావాలి, విద్యా హక్కు – ప్రతి ఒక్కరి హక్కు, ప్రభుత్వ బడి – పిల్లల భవిష్యత్తు మేలని విద్యార్థుల తల్లిదండ్రు లకు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థుల పేరెంట్స్ కు ప్రభుత్వ పాఠశాలలో పంపిస్తున్న సౌకర్యాలు వివరించి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను పంపే విధంగా అవగాహన చేసి పలువురు విద్యార్థు లను ప్రభుత్వ పాఠశాల లకు వచ్చే విధంగా పేరెంట్స్ కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతి నిధులు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధి వేగవంతం చేయాలి

## – మున్సిపల్ అధికారులకు కలెక్టర్ దీపక్ తివారి ఆదేశాలు

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 11( ప్రజా జ్యోతి): జిల్లాలోని వికారాబాద్, పరిగి, కొడంగల్, తాండూర్ మున్సిపాలిటీల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పన, ప్రజా సేవల అమలుపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో చేపడుతున్న రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పార్కులు, తాగునీటి సరఫరా వంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ తో పాటు వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల శుభ్రతపై ముందస్తు చర్యలు చేపట్టి, ఎక్కడా నీరు నిల్వ కాకుండా చూడాలని సూచించారు. అలాగే ఫాగింగ్ మిషన్లు, బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించి, మున్సిపల్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను



ఆదేశించారు. జిల్లాలో వాటర్ ట్యాక్స్, షాపింగ్ కాంప్లెక్స్ ట్యాక్స్ బకాయిలు అధికంగా ఉన్నాయని పేర్కొంటూ, ప్రజలు వెంటనే చెల్లించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జడ్పి సీఈఓ సుధీర్, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు విక్రమ్ సింహ రెడ్డి, బలరాం నాయక్, మల్లేష్, రాకేష్ రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

మొదటిపేజీ తరువాయి..

నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ డబ్బు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్–6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం–6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్–2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్– 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం–6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్–2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.

# రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి



మొదటిపేజీ తరువాయి..

ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్–2లో 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు 38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్ఏఐకి 626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్ఎండీఏ మాస్టర్ ఎ÷–లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ల్గ÷దరాబాద్?అమరావతి?బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. 120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ది చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం–2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్న సిఎం రేవంత్ రెడ్డి గురువారం నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాష్ట్రానికి సంబంధించినే పలు ప్రాజెక్టులపై చర్చించారు. ఇకపోతే కేంద్ర విద్యుత్, గృహనిర్మాణ / పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. తెలంగాణలె చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, గృహనిర్మాణంపై చర్చించారు.

# గురుకుల విద్యలో మరో విప్లవాత్మక అడుగు

హైదరాబాద్,జూన్11(ప్రజాజ్యోతి): సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, ప్రపంచ స్థాయి విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను సామాజిక మార్పుకు ప్రధాన ఆయుధంగా భావిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) మూడవ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశం గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్య, ఉపాధ్యాయ సంక్షేమం, ఉన్నత విద్య అవకాశాల విస్తరణకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను బోర్డు ఆమోదించింది. డిగ్రీ కళాశాలల నిర్వహణ కోసం ప్రత్యేక పరిపాలనా విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు యూజీసీ వేతన స్కేలు అమలుపై సానుకూల నిర్ణయం. తీసుకున్నారు. డిగ్రీ కళాశాలలకు న్యాక్ గుర్తింపు సాధించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు. ఉన్నత విద్య కోసం దేశ, విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే ఎస్సీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సహాయం అందించేందుకు ఆమోదం లభించింది. 9వ తరగతి నుంచే నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు మరో 9 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించాలని నిర్ణయం. క్రాఫ్ట్ టీచర్లు, ఆర్ట్ టీచర్లను టీజీటీలుగా గుర్తించే ప్రతిపాదనకు ఆమోదం. సెలవు రోజుల్లో విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు 'ఫోన్ మిత్ర' సౌకర్యం ఏర్పాటు చేయాలని నిర్ణయం. రాష్ట్ర కార్యాలయంలో భర్తీ చేసే పోస్టులకు రోస్టర్ విధానం అమలు చేయాలని తీర్మానం. భవిష్యత్ ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని డిగ్రీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయం. హైదరాబాద్‌లో టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ ఆధ్వర్యంలో ఫార్మసీ కళాశాల స్థాపనకు సూత్రప్రాయ ఆమోదం. గురుకుల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఫౌండేషన్ సెంటర్లను బలోపేతం చేయడం, అదనపు స్జబెక్ట్ నిపుణులను నియమించడం.

# ఆత్మ నిర్భర్ మహిళాయోజన

జహీరాబాద్, జూన్ 11(ప్రజా జ్యోతి న్యూస్): నిర్వాహకులు విశ్వ మాంగళ్య మహాసభ సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ హస్బి పూర్ణిమ ఆధ్వర్యంలో గురువారం ఏకాదశి శుభ సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర కాలనీ హనుమాన్ మందిరంలో ఆత్మ నిర్భర్ మహిళలు అందరి సమక్షంలో వేమారెడ్డి కాలనీ మహీంద్రా కాలనీ భారత్ నగర్ మహిళలు పస్తాపూర్ మహిళలందరిచే స్థానిక హనుమాన్ మందిరంలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ అంకితభావంతో 12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నరేంద్ర మోడీ పేరు హస్బి పూర్ణిమ ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలు హనుమాన్ చాలీసా పారాయణం విష్ణు సహస్రనా



మాలు భగవద్గీత పట్టణం లలితా సహస్రనామ పారాయణం ఆత్మనిర్భర్ మహిళలందరికీ చేయించడం జరిగింది. దేశం సుభిక్షంగా ఉండాలని హస్బి పూర్ణిమ మాట్లాడుతూ మన భారత దేశ ప్రధాని మోదీ ఉన్నారు. కాబట్టి భారతదేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉంటున్నారని చిన్న చీమ కూడా కుట్టకుండా దశాబ్దాల కొన్ని వందలు పెండింగ్ లో ఉన్న అయోధ్య రామ మందిరం జాతికి అంకితం చేసి మనందరికీ శ్రీరామ ఆశీస్సులు అందించిన మన భారత దేశ ప్రధాని కి మొదట నా యొక్క ప్రాణా మాలు తెలియజేస్తున్నా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 12 సంవత్సరాల పాలన లో దేశం మళ్ళీ రంగాలు అభివృద్ధి చెందిందని తెలంగాణ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు మౌలిక సదుపాయాలు పారిశ్రామిక పట్టణ ప్రగతికి పలు అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో సహకరిస్తున్న తెలంగాణకు కొన్ని కోట్ల రూపాయలను విడుదల చేసి తెలంగాణ ప్రజల అంకితం చేసిన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# ర్యాలీ కి ఆదివాసీ సంఘాలకు ఎలాంటి సంబంధం లేదు

జన్నారం, జూన్11(ప్రజాజ్యోతి) ఈ నెల 10 బుధవారం జరిగిన ర్యాలీకి మండలంలో ఉన్న నాలుగు ఆదివాసీ సంఘాలకు,9 తెగలకు ఎలాంటి సంబంధం లేదని రాయిసెంటర్ సార్మేడి కొమ్ముగూడెంకు చెందిన పూసమ్ సోనేరావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు రాయిసిడం కాళీ, ఆదివాసి సంఘం మండల అధ్యక్షుడు యశ్వంథ్ రావు, రాజ్ గౌండ్ సేవాసమితి అధ్యక్షుడు హన్మంతరావు, ఉపాధ్యక్షుడు




వసంత్ లు తెలిపారు. గురువారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసి సంఘాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ర్యాలీకి పిలుపునిచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సైని కోరారు. మండల ఆదివాసీ సంఘాలకు సమాచారం ఇవ్వకుండా చేసే ర్యాలీలకు మండల ఆదివాసీలు, స్పందించవద్దని భవిష్యత్తులో మరొకసారి ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,బొజ్జు,ధర్మ,రాజేశ్వర్, ఆనంద్ రావు, భగవంతరావు, గంగు, మహేష్, భారిక్ రావు, జంగు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దుచేస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఇవ్వొచ్చు కదా అన్నారు. . ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం. పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమాచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యూడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృథా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799,